
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



అన్నమయ్య
జిల్లా వార్తలు

5

బుధవారం 12 ఫిబ్రవరి 2025

ఎస్సీ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- 48 యూనిట్లకు రూ.74.50 లక్షల రుణం
- కలెక్టర్ చామకూరి శ్రీధర్



మహిళలకు రుణాల పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ రుణాలను పొంది జీవనోపాధులు మెరుగుపర్చుకుని ఎస్సీ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో పీజీఆర్‌ఎస్ హాలులో సెర్ప్, ఎస్సీ కార్పొరేషన్, ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ఎస్సీ మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకం ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకంపై ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ఎస్సీ మహిళల జీవనోపాధుల మెరుగుదలకు రాయితీతో వడ్డీలేని రుణాలను అందజేస్తున్నాయన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 47 యూనిట్లకు రూ.74.50 లక్షల రాయితీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. ఇలాంటి మంచి పథకాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని, వారి జీవనోపాధులను మెరుగుపర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం మంజూరైన రుణాలను మహిళలకు అందజేశారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి దాసరి నాగార్జున, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏమీ మారలే...



- వైసీపీ నిర్లక్ష్యంతో విద్యార్థినులకు తీరని నష్టం
- 2020లో ప్రారంభించినా ముందుకు సాగని పనులు
- కేజీబీవీ భవనంలోనే ఇంటర్ విద్యార్థినులు
- ప్రభుత్వం మారినా తప్పని తిప్పలు

సుండుపల్లె, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో పడ్డ ఇబ్బందులే ఇప్పటి కూటమి ప్రభుత్వంలోనూ విద్యార్థినులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థకు తీరని నష్టం వాటిల్లింది. అమ్మఒడి ఇచ్చి పాఠశాలల్లోని సమస్యలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకపోవడం వలన సమస్యలు అధికమయ్యాయని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుండుపల్లె మండలంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఏర్పాటు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా పాఠశాలతో పాటు బాలికల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం మంచిదే కానీ విద్యార్థులకు ఉండేదానికి భవనాలు, తగిన వసతులు లేకుండా, ల్యాబ్ సౌకర్యం, వసతులు కల్పించకుండా అనుమతులు ఇవ్వడంతో విద్యార్థినులకు కష్టాలు మొదలయ్యాయి. జూనియర్ కళాశాలకు సంబంధించిన తరగతి గదులు, హాస్టల్ నిర్మించకపోవడంతో బాలికల విద్యాలయంలోనే జూనియర్ కళాశాల విద్యార్థినులు కూడా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు 250 మంది విద్యార్థినులు, జూనియర్ కళాశాలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 67 మంది అందరూ కలిసి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోనే విద్య అభ్యసిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా విద్యార్థినుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా ఇప్పటి వరకు ఎటువంటి ముందడుగు పడకపోవడం చూస్తుంటే నాటికి నేటికి ఏమి మార్పు వచ్చిందని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల నిర్మాణానికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

పునాదులకే పరిమితం

2019 సంవత్సరంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. రూ.1.60 కోట్లతో కళాశాల భవన నిర్మాణం కోసం 2020 సంవత్సరంలో పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించి దాదాపు 5 సంవత్సరాలు కావస్తున్నా ఎటువంటి ఫలితం లేదు. అప్పట్లో పనులు ప్రారంభించి బేస్ మట్టం వరకు పనులు చేసి నిలిపివేశారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో వదిలేయడంతో కళాశాల భవన నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. పనులు ఆపేసినా గత ప్రభుత్వంలో ఎవరూ పట్టించుకోలేదు. భవన నిర్మాణం కోసం శిలాఫలకం వేసిన ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ ఆ తర్వాత దాని గురించి అస్సలు పట్టించుకోలేదు. గదుల కొరతతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులకు సైతం కూర్చునేందుకు అదనపు గది లేదని చెబుతున్నారు.



ఇరుకు గదుల్లో జూనియర్ కళాశాల విద్యార్థినులు

రక్షణ గోడ కూడా తీసేశారు

కాంట్రాక్టు పనుల కోసం మొదటి అంతస్తుకు ఉన్న రక్షణ గోడ కూడా తొలగించడంతో విద్యార్థినులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టు పనుల కోసం రక్షణ గోడను కూల్చారు కానీ అనంతరం దానిని నిర్మించలేదు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడం, పాఠశాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం వలన ఈ సమస్యలు కొలువుదీరాయి. మొదటి అంతస్తులో విద్యార్థినులు గదుల్లో ఉండి చదువుకుంటున్నారు. అక్కడే నిద్రపోతున్నారు. అనుకోకుండా నిద్రమత్తులో అక్కడ నుంచి పడితే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉంది. గతంలో ఇద్దరు, ముగ్గురు విద్యార్థినులు భవనంపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయం గతంలో ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించినందుకు అప్పటి అధికారులు, వైసీపీ పాలకులు ఆ పాఠశాలలో చదివే విద్యార్థినులు, ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యలను ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకెళ్తారా అని మరీ వారిని బెదిరించారు. తక్షణం రక్షణ కూడా నిర్మించాలని విద్యార్థినులు కోరుకుంటున్నారు.

త్వరలో టెండర్లు

- మురళి, జిల్లా సమగ్రశిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

గత ప్రభుత్వంలో ప్రారంభించి ఆగిపోయిన సుండుపల్లె కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు త్వరలో టెండర్లు పిలుస్తాము. అంతేగాకుండా మరికొన్ని మండలాల్లో జూనియర్ కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వనుంది. టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తాము.



అర్ధంతరంగా ఆగిన జూనియర్ కళాశాల భవన నిర్మాణం

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు



జీవిత ఖైదు పడ్డ ధనుంజయ

రామాపురం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): భార్యను దారుణంగా హత్య చేసిన కేసులో భర్త ధనుంజయకు ఐదవ అదనపు జిల్లా జడ్జి జీవితఖైదు, రూ.5 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ పాతపల్లికి చెందిన మీనిగ ధనుంజయకు సంబేపల్లె మండలం కొత్తపల్లెకు చెందిన ఉడయం భద్రయ్య పెద్ద కుమార్తె పెద్దరెడ్డెమ్మతో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కట్నకానుకలు కింద ఏడు తులాల బంగారు, లక్ష రూపాయలు ఇచ్చి వివాహం చేశారు. అయితే అదనపు కట్నం కోసం తన కుమార్తెను మానసికంగా, శారీరకంగా వేధిస్తుండేవాడని, 2017 ఫిబ్రవరి 27వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో తన అల్లుడు ధనుంజయ తన కుమార్తె తలపైన కొట్టి హత్య చేసినట్లు ఫిర్యాదు చేశారు. అప్పటి పులివెందుల అడిషనల్ ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపారు. ఆ కేసును విచారించిన 5వ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్‌కుట్టి ధనుంజయకు జీవితఖైదుతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థినులపై అసభ్య పదజాలంతో దూషణ

- అధ్యాపకుడికి మెమో జారీ

వాల్మీకిపురం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధిస్తున్న అధ్యాపకుడికి సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు మెమో జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక డిగ్రీ కళాశాలలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులను కామర్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న వ్యక్తి నిత్యం అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధిస్తుండేవాడని విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్ స్థానిక అధ్యాపకులతో కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేసి సంబంధిత అధ్యాపకుడికి మెమో ఇచ్చారు. కమిటీ ఇచ్చిన వివరాలు, కళాశాల విద్యార్థుల ఫిర్యాదు మేరకు కడప ఆర్జేడీ నాగలింగారెడ్డికి నివేదిక పంపారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబును మంగళవారం వివరణ కోరగా కామర్స్ అధ్యాపకుడు సుదర్శన్ విద్యార్థినుల పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధించడం నిజమేనని, కళాశాల అధ్యాపక కమిటీ ఇచ్చిన నివేదికను ఆర్జేడీకి పంపామని, రెండు రోజుల్లో విచారణ నిమిత్తం ఆర్జేడీ కళాశాలకు వస్తారని, అనంతరం అధ్యాపకుడిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు.

త్వరలో తహశీల్దార్ల బదిలీ !

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పరిపాలనా సౌలభ్యం కోసం పలువురు తహశీల్దార్‌లను త్వరలో బదిలీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముగ్గురు తహశీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మరికొంతమంది తహశీల్దార్ల పనితీరు బాగోలేదని ఉద్దేశ్యంతో వారిని కూడా బదిలీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఇందులో రాజంపేట డివిజన్‌లో ఇద్దరిని, రాయచోటి డివిజన్‌లో ఒకరిని, మదనపల్లె డివిజన్‌లో ఒకరిని మార్చే అవకాశాలున్నట్లు తెలిసింది. ఈ బదిలీలు రెండు, మూడు రోజుల్లో వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

- 11 అంకెలతో ఏపీఎఫ్ఆర్ కార్డులు
- జిల్లాలో నమోదు ప్రక్రియ ప్రారంభం

6

పుల్లంపేటలో పోలీసు దాష్టీకం

- భార్య ఫిర్యాదుతో అర్ధరాత్రి ఇంట్లోకి దూరి దౌర్జన్యం
- రోడ్డుపై కొట్టుకుంటూ పోలీసుస్టేషన్‌కు
- ఒళ్లంతా గాయాలతో ఆసుపత్రిలో చేరిన వ్యక్తి

పుల్లంపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): భార్యాభర్తల మధ్య ఉన్న చిన్న సమస్యను పరిష్కరించాల్సిన పోలీసు విచక్షణ కోల్పోయి అర్ధరాత్రి ఇంట్లోకి దూరి బూటుకాలితో తన్నుతూ, లాఠీతో చితకబాదిన సంఘటన పుల్లంపేటలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పుల్లంపేటలోని చిట్వేలి రోడ్డులో శివప్రసాద్ అనే వ్యక్తి ఎలక్ట్రీషియన్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనను భర్త ఇబ్బంది పెడుతున్నాడని శివప్రసాద్ భార్య మాధురి 100కు డయల్ చేసి ఫిర్యాదు చేసింది. దీంతో శివప్రసాద్‌ను పోలీసులు పోలీసుస్టేషన్‌కు పిలిపించి విచారించి ఇంటికి పంపారు. ఆ తర్వాత ఏమి జరిగిందో ఏమోకాని బీట్ కానిస్టేబుల్ అర్ధరాత్రి వారి ఇంటిలో దూరి లాఠీతో చితకబాదాడు. బాధితుడు చెప్పిన వివరాల మేరకు... కానిస్టేబుల్ రామక్రిష్టారెడ్డి అర్ధరాత్రి సమయంలో తన ఇంట్లోకి వచ్చి చొక్కా పట్టుకొని బయటకు లాగి దోమతెర కర్రతో చితకబాదాడని వాపోయాడు. అంతటితో ఆగకుండా రోడ్డువెంబడి ఈడ్చుకుంటూ కొట్టుకొంటూ పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. శరీరంలో ఇక్కడ అక్కడ తేడా లేకుండా వీపుపైన, భుజాలపైన, ముఖంమీద, పిక్కల పైన లాఠీ, డ్రిప్ పైపుతో కొట్టడంతో ఒళ్లంతా కమిలిపోయింది. రాత్రి ఒంటిగంట పైన స్టేషన్‌కు తీసుకువచ్చి ఉదయం 6 గంటల వరకు అప్పుడప్పుడూ కొటింగ్ ఇస్తూనే వచ్చాడని బాధితుడు కన్నీరుమున్నీరయ్యాడు. సార్ నన్ను ఎందుకు కొడుతున్నారు, నేనేమి తప్పు చేశానని అడిగితే కొడకా.. మాకే ఎదురు సమాధానం చెబుతావా అంటూ ముఖంపై బూటుకాలితో తన్ని నిన్ను ఎవరు కాపాడుతారో చూస్తా అంటూ బెదిరించాడని భోరున విలపించాడు. సార్ ఆపరేషన్ జరిగింది. ముఖంపై ప్లేట్లు పెట్టారు, కాళ్లల్లో రాడ్‌లు ఉన్నాయి. దయచేసి కొట్టకండి సార్ నేనేమన్నా క్రిమినల్‌నా, దొంగనా అనగానే మళ్లీ కొట్టారని, కాళ్లు పట్టుకుని బతిమిలాడినా ఆ పోలీసు కనికరం చూపలేదని వాపోయాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు శివప్రసాద్ ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్‌తో మాట్లాడారు. తనకు ఈ విషయం తెలియదని, మీరు పంపిన ఫొటోలు చూసినంతవరకు విషయం అర్థం కాలేదని, కానిస్టేబుల్ ఎవరూ నాకు సమాచారం ఇవ్వలేదని, లాఠీ దెబ్బలతో గాయపడిన శివప్రసాద్‌ను ఆసుపత్రికి పంపించి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పోలీసు చేతిలో గాయపడిన శివప్రసాద్

ఒక టేబుల్ ఐదు కుర్చీలు



కార్యాలయంలో ఒక టేబుల్ ఐదు కుర్చీలు ఉన్న దృశ్యం

- ఆ కార్యాలయంలో ఉన్నది ఒక్కరే..
- ఆయన కూడా వారానికి ఒకసారి మాత్రమే కనిపిస్తారు...
- ఇదీ జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం తీరు

రాయచోటి(కలెక్టరేట్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు నిరుద్యోగులతో కళకళలాడిన జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయాలు నేడు వెలవెలబోతున్నాయి. అప్పట్లో ఆ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉండేది. అలాంటి ఆ కార్యాలయాన్ని తెరిచే నాథుడే లేడు. ఆ కార్యాలయంలో ఒక టేబుల్ ఐదు కుర్చీలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ఆ కార్యాలయానికి ఉన్న ఒక ఇన్‌చార్జ్ అధికారి కూడా వారానికి ఒకసారి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మాత్రమే హాజరవుతారు. గత ప్రభుత్వం జిల్లాల విభజన అయితే చేసింది కానీ అందుకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఆఫీసుకు ఒక రూం ఇచ్చారు. అయితే అందులో ఒక టేబుల్, నాలుగు కుర్చీలు తప్ప అక్కడ మరేమీ కనిపించవు. అంతేగాకుండా కేవలం ఒకే ఒక ఉద్యోగిని కడప నుంచి ఇక్కడికి కేటాయించడం ఆయన కూడా వారానికి ఒకసారి మాత్రమే పీజీఆర్ఎస్‌లో హాజరు కావడం తప్ప వేరే ఉద్యోగాలు ఇచ్చే అవకాశం కనుచూపు మేరా కనిపించడం లేదని వాదన బలంగా వినపడుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, ఎంప్లాయిమెంట్ అధికారులు కలిసి నెలకు ఒక ప్రోగ్రాం నిర్వహించి అందులో యువతకు ఉద్యోగావకాశాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ ఉపయోగం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త జిల్లాలో అధికారులను కేటాయించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిరుద్యోగులు, ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దోనప్పను వివరణ కోరగా కొత్త జిల్లాల్లో పోస్టింగ్ అలాట్‌మెంట్ చేయడం లేదు. కాబట్టి కడప జిల్లా నుంచి వారానికి ఒకసారి అన్నమయ్య జిల్లాకు వస్తున్నాము. ప్రభుత్వం చర్యలు తీసుకుని కొత్త జిల్లాలకు అధికారులను కేటాయిస్తే మేము తప్పకుండా అక్కడే ఉండి ఉద్యోగాలు చేస్తామని చెప్పడం గమనార్హం.

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం



గాదెల పంట పొలాల్లో గజరాజులు

- అరటితోట ధ్వంసం
- తోటను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గాదెల, నూకనపల్లె గ్రామ పంచాయతీలకు చెందిన రైతులు ఏనుగుల భయంతో వణికిపోతున్నారు. గాదెల రెవెన్యూ పొలం జీవీపురం హరిజనవాడ గ్రామానికి చెందిన నాగతోటి పెంచలయ్య అనే రైతుకు సంబంధించిన అరటితోటను సోమవారం రాత్రి ఏనుగులు ధ్వంసం చేసి పంటకు నష్టం కలిగించాయని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై రెవెన్యూ, అటవీ శాఖాధికారులకు సమాచారం ఇవ్వగా వారు పరిశీలించి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. వేసవికాలం రావడంతో అడవి జంతువులు సమీప పంట పొలాలకు, గ్రామాలకు వచ్చి నష్టాలు కలిగిస్తూ ఉంటాయని, అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న వై.కోట, నూకనపల్లె, బాలిరెడ్డిపల్లె, గాదెల గ్రామాలకు చెందిన రైతులు ఏ రూపంలో నష్టం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఏనుగుల దాడిలో ధ్వంసమైన అరటి తోట

చికెన్ ధర ఢమాల్

- బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్..

గాలివీడు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్‌తో చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో నెల రోజులుగా లక్షల కోళ్లు మృత్యువాత పడుతుండగా బర్డ్‌ఫ్లూతోనే చనిపోతున్నాయని అధికారులు నిర్ధారించారు. ఆ ప్రాంతాల్లో కొద్దిరోజులు చికెన్, గుడ్లు తినవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. రాయలసీమలో బర్డ్‌ఫ్లూ ఆనవాళ్లు లేకపోయినప్పటికీ ఇక్కడ కూడా చికెన్ తినడానికి ప్రజలు భయపడుతున్నారు. దీంతో చికెన్ కేజీ రూ.150కి పడిపోయింది. బర్డ్‌ఫ్లూ ప్రభావంతో పౌల్ట్రీ యజమానులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, కొనుగోళ్లు తగ్గడంతో చికెన్ వ్యాపారులు లబోదిబోమంటున్నారు. బర్డ్‌ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గించడం, లేదా మానేయడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

మామిడి పూత వచ్చిందోచ్..!



రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట ప్రాంతంలో వచ్చిన మామిడి పూత

- ప్రతికూల వాతావరణంతోనే...
- దిగుబడి ఆలస్యం అవుతుందని రైతుల్లో ఆందోళన

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మామిడి పూతలు సాధారణంగా డిసెంబరు మాసంలో వస్తుంటాయి. కానీ ఈ ఏడాది ప్రతికూల వాతావరణంతో పూతలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో దిగుబడి ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పలుసార్లు వర్షాలు కురవడంతో పిచికారీ చేసిన మందులతో ఫలితాలు లేకుండా పోయాయని రైతులు అంటున్నారు. మామిడి డిసెంబరు మాసంలో పూతలు వచ్చి ఫిబ్రవరి నెలకు పిందె సైజు కాయలు వచ్చి ఉండాలి. అలాంటిది ప్రస్తుతం పూత దశలోనే ఉంది. దీంతో కాయలు ఏప్రిల్ మాసం ఆఖరికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో విజయవాడ, చిత్తూరు, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన మామిడి కాయలు మార్కెట్‌లోకి ముందుగానే వచ్చేస్తాయని, ఇక రైల్వేకోడూరు మామిడి కాయలకు డిమాండ్ ఉంటుందా లేదా అన్న సందేహం రైతులు, వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది.

రైల్వేకోడూరు, పెనగలూరు, పుల్లంపేట, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లో అత్యధికంగా మామిడి తోటను రైతులు సాగు చేస్తున్నారు. ఈ సాగుకు ఎకరాకు రూ.60 వేల వరకు రాగా, ఆదాయం రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుంది. రకాన్ని బట్టి సంవత్సరానికి రెండు కాపుల దిగుబడి ఉంటుంది. కాగా మొదట నియోజకవర్గ వ్యాప్తంగా శెట్టిగుంట నుంచే మామిడి పూతలు మొదలవుతాయి. ఆలస్యమైనా శెట్టిగుంట నుంచే మామిడి పూతలు ఈ ఏడాది కూడా ప్రారంభమయ్యాయి. ఎందుకంటే శెట్టిగుంట ప్రాంతం అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉంటుంది. నీరు, నేలల స్వభావం, రైతుల శ్రమ తదితరవి ఇక్కడ కలసి వస్తాయి. దీంతో పాటు రసాయనిక ఎరువులు తగ్గించి, ఎక్కువగా జీవన ఎరువులు వినియోగం చేయడంతో ఇక్కడ ముందుగా పూతలు వస్తాయని రైతులు అంటున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఖాదర్, పులిహోరా, తోతాపూరి, నీలం, మల్లికా, బేనీషా, మాల్గోవా, నూనెపసందు, రెడ్డీపసందు, కాలేపాడు, నాటు రకాలు, ఊరగాయ రకాల మామిడిని రైతులు సాగుచేస్తున్నారు. రైల్వేకోడూరులో సుమారు 45 మామిడి మండీలు ఉన్నాయి. ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు రైతులు, వ్యాపారులు ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడ పండించే మామిడి రుచి, రంగు, వాసన ఉంటుంది. అందువల్ల దక్షిణ భారతదేశంలోనే రైల్వేకోడూరు మామిడికి పేరు ఉంది. ఢిల్లీ, ముంబై, తమిళనాడు, కేరళ, ఆగ్రా తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు రైల్వేకోడూరుకు వచ్చి మకాం వేసి వ్యాపారం చేస్తారు. సీజన్‌లో సుమారు రూ.100 కోట్లకు పైబడి వ్యాపారం సాగుతుంది. గుత్తి, గుంతకల్లు, ఆళ్లగడ్డ, నంద్యాల, కడప, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి కూలీలు సీజన్‌లో ఉండి పనులు చేస్తారు. సుమారు వెయ్యి మంది కూలీలు వస్తారు. చాలా మంది రైతులు ఆర్గానిక్‌తో మామిడి పంటను సాగు చేస్తున్నారు. మరి కొందరు ప్రకృతి పరంగా లభించే వాటితో మొక్కలకు అందిస్తున్నారు. రసాయనిక ఎరువులు కొద్దిగానే వాడుతున్నారు. మందులు చాలా మంది వేపనూనెను పిచికారీ చేస్తున్నారు. దీంతో కాయలకు మచ్చరాదని రైతులు అంటున్నారు.



మామిడిపై ఆశలు పెట్టుకున్నాం

ఈ ఏడాది మామిడిపై ఆశలు పెట్టుకున్నాం. కానీ ఆలస్యంగా పూతలు వచ్చాయి. దిగుబడులు బాగా వస్తాయని అనుకుంటున్నాము. ఇప్పటికే సాగు కోసం ఎకరాకు రూ. 60 వేలు ఖర్చు చేసి ఉన్నాం. కాయలు వచ్చే సమయానికి డిమాండు ఉంటే రైతులు పెట్టిన పెట్టుబడి వస్తుంది. లేదంటే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది.

- చంద్ర, రైతు, శెట్టిగుంట

మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

-ఎన్.వెంకటరమణ, ఆదర్శ రైతు, శెట్టిగుంట



మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి. కోతలు పూర్తి కాగానే కొమ్మ కత్తిరింపులు జరిగిపోవాలి. ప్రతి ఏటా సెప్టెంబరు మాసంలో ఎరువులు వేసుకోవాలి. గ్రామీణ ప్రాంతంలో లభించే వేప ఆకు, గానుగ పిండి, దిబ్బ ఎరువు తదితర వాటిని సేకరించి పాదుల్లో వేసుకోవాలి. మల్టీ విటమిన్ పరంగా ఉన్న మందులు పిచికారీ చేసుకోవాలి. దీంతో మామిడి చెట్లకు పోషకాలు అందుతాయి. కాపు పుష్కలంగా అందుతుంది. దిగుబడులు బాగా అందుతాయి. వేపనూనె మామిడికి పిచికారీ చేస్తే కాయకు మచ్చలు ఏర్పడకుండా ఉంటుంది.

భూముల యూనిక్ ఐడీ కోసం

నమోదు చేసుకోండి



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

రామాపురం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ భూముల యూనిక్ ఐడీ కోసం పట్టాదారు పాసుబుక్కు, లేదా వన్‌బీ, ఆధార్ కార్డుతో లింకు ఉన్న ఫోన్ నెంబర్ రైతు సేవ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్టపల్లి రైతు సేవ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగం డిజిటలైజేషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడీ) ఇస్తుందన్నారు. సొంత భూములు గల రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న వివిధ పథకాలు, రాయితీలు, సేవలు పొందాలంటే రైతు ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఏఈవో కవిత, రైతు సేవ కేంద్రం సిబ్బంది లక్ష్మిదేవి, రైతులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

- జిల్లా రవాణా శాఖాధికారి ప్రసాద్



సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రసాద్

రాజంపేట టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రులు జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుందని జిల్లా రవాణాశాఖాధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం అన్నమాచార్య యూనివర్సిటీలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఆయన ప్రసంగించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ , కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనం నడిపేటపుడు అతి వేగం, మద్యం మత్తు, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం ప్రమాదకరమన్నారు. వీటిని నివారిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునన్నారు. రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. రాజంపేట మోటారు వాహనాల తనిఖీ అధికారి వినోద్‌కుమార్, మన్నూరు సీఐ అలీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ తదితరులు మాట్లాడారు.

చెరువును ఆక్రమించారని ప్రహరీ తొలగింపు



చెరువును ఆక్రమించి కట్టిన ప్రహరీని తొలగిస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయానికి సంబంధించిన ప్రహరీ చెరువు ఆక్రమణలో ఉందని రాజంపేట తహశీల్దారు పీరుమున్నీ ఆధ్వర్యంలో దానిని తొలగించారు. చెరువును ఆనుకుని 1.50 ఎకరాల్లో ప్రహరీని నిర్మించారని సర్వే చేసి ఆక్రమణ జరిగిందని నిర్ధారించి సోమ, మంగళవారాల్లో ఎక్స్‌కవేటర్‌తో దానిని తొలగించారు. ఇటీవల చెరువు ఆక్రమణ జరిగిందంటూ చుట్టుపక్కల గ్రామస్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో సర్వే చేసి చెరువు ఆక్రమణకు గురైన ప్రాంతంలో నిర్మించిన గోడను తొలగించారు. సర్వేనంబరు 1082లో ఈ ఆక్రమణ జరిగినట్లు గుర్తించి తొలగించినట్లు తహశీల్దారు పీరుమున్నీ తెలిపారు. వీఆర్వో, సర్వేయర్, ఆర్ఐ తదితరులు ఈ గోడ కూల్చే కార్యక్రమంలో తహశీల్దారుతో కలిసి పాల్గొన్నారు.

ఆక్రమణపై సమగ్ర సర్వే చేయాలి

అన్నమాచార్య యూనివర్సిటీ వారు ఆక్రమించిన భూములపై సమగ్ర విచారణ చేసి తొలగించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేశ్‌నాయుడు డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా ఒకటి రెండు చోట్ల గోడలను తొలగించిన మాత్రాన ఆక్రమణలు పోవని, దీనిపై సమగ్ర విచారణ చేసి వారు ఆక్రమించిన భూములన్నింటిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తహసీల్దార్‌లు, సర్వేశాఖ సిబ్బంది, వీఆర్‌వోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే, రెవెన్యూ సదస్సుల అర్జీలు, పీజీఆర్ఎస్ అర్జీలు, ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలు, తదితర అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని, తహసీల్దార్లందరూ ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను వీఆర్‌వోలతో, గ్రామ స్థాయి సర్వేయర్లతో సమీక్ష జరిపి అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. పలు మండలాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వే గురించి మాట్లాడుతూ మండల సర్వేయర్లు అందరూ దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న రీసర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్‌వో మధుసూదన్‌రావు, సబ్‌కలెక్టర్లు, ఆర్డీవో సర్వే శాఖ ఏడీ, తహసీల్దార్‌లు, రెవెన్యూ శాఖ సిబ్బంది, సర్వేశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకుంటున్నట్లు

జనసేన నాయకుడి వీడియో

- ఫోన్ స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి
- గాలింపు చేపట్టి ఆచూకీ కనుగొన్న పోలీసులు



పోలీసుస్టేషన్‌లో అస్లామ్ నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి

కలికిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమస్యలతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని వీడియో పోస్టు చేసి ఫోన్ స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన జనసేన నాయకుడి ఆచూకీని పోలీసులు ఎట్టకేలకు కనుగొన్నారు. వివరాలిలా ఉన్నాయి. జనసేన మండల నాయకుడు అస్లామ్ స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు సబ్ కాంట్రాక్టు పొందాడు. మదనపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో స్మార్ట్ మీటర్లు బిగించే పనిని చేపట్టాడు. హైదరాబాదుకు చెందిన కాంట్రాక్టు సంస్థ అపర్ణ ఓవర్సీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తరపున స్మార్ట్ మీటర్లు బిగించే పని నవంబరు నుంచి మొదలు పెట్టాడు. ఈ పనుల కోసం రూ.13.50 లక్షల బిల్లులు అస్లామ్‌కు అపర్ణ సంస్థ చెల్లించాల్సి ఉంది. ఎన్ని రోజులైనా బిల్లులు రాకపోడంతో స్థానికంగా కూలీలకు సర్దుబాటు చేయలేక ఆర్థిక సమస్యల్లోకి వెళ్లాడు. మంగళవారం తన సమస్యలకు సంబంధించి అస్లామ్ వీడియోను రికార్డు చేసి జనసేన గ్రూపులో పోస్ట్ చేశాడు. బిల్లులు రాకపోవడంతో తాను ఆత్మహత్య చేసుకోవడం మినహా మార్గం లేదని ఈ వీడియోలో పేర్కొంటూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. విషయం తెలిసిన వెంటనే మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్ తదితరులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆ తరువాత అస్లామ్ భార్య స్వాతి ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు టీములు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈలోగా రాయచోటి నుంచి డాగ్ స్క్వాడ్‌ను కూడా రప్పించి అన్ని కోణాల్లో గాలింపు ముమ్మరం చేశారు. సెల్‌ఫోను స్విచాఫ్‌లో ఉండటంతో అస్లామ్ ఆచూకీ క్లిష్టతరంగా మారింది. అనంతరం ఇతర ఆధునిక సాంకేతిక విధానాల్లో శోధించారు. ఎట్టకేలకు రాత్రి 7.30 గంటల సమయంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పరిసరాల్లో అస్లామ్ ఆచూకీ కనుగొన్నారు. ఆ వెంటనే పోలీసులు అతడిని పోలీసుస్టేషనుకు తీసుకొచ్చారు. అక్కడి నుంచే ఎస్పీతో మాట్లాడించారు. అనంతరం సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి స్థానిక నాయకుల సమక్షంలో అస్లామ్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. జనసేన పీలేరు ఇన్‌చార్జ్ బెజవాడ దినేష్, మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యుడు సనావుల్లా, వైజాగ్ బాషా, వెంకటనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అస్లామ్ భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

- 11 అంకెలతో ఏపీఎఫ్ఆర్ కార్డులు జారీ
- జిల్లాలో నమోదు ప్రక్రియ ప్రారంభం



మదనపల్లె రైతు సేవా కేంద్రంలో రైతుల వివరాలతో ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆధార్‌కార్డు, విద్యార్థులకు అపార్ కార్డు మంజూరు చేసిన విధంగానే రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డు (యూనిక్ ఐడెంటిటీ కార్డు) జారీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపక్రమించాయి. 11 అంకెలతో ఒక రైతుకు ఒకే గుర్తింపు కార్డు నమోదు చేసి పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ ఏపీఎఫ్ఆర్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించింది. 30 మండలాల్లోని రైతు సేవా కేంద్రాలకు రైతులను పిలిపించుకుని ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. తొలుత పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులకే ఈ గుర్తింపు కార్డు జారీ చేయనుండగా, డీకేటీ రైతులకు మాత్రం ఇప్పట్లో ఈ గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు.

ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ కార్డు

దేశంలోని పౌరులందరికీ యూనిక్ రిజిస్ట్రేషన్ కార్డు (ఆధార్‌కార్డులు), విద్యార్థులకు అపార్ కార్డులు పంపిణీ చేసిన విధంగానే రైతులకూ ఒక ప్రత్యేక గుర్తింపు కార్డు పంపిణీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రైతులకు యూనిక్ గుర్తింపు కార్డులు పంపిణీ చేసేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ శాఖాధికారులు సంయుక్తంగా ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాలోని 30 మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ ఏపీఎఫ్ఆర్ ప్రక్రియ ప్రారంభించారు.

ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ ఎలాగంటే..?

ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ కోసం రైతులు పలు రికార్డులను అధికారుల వద్ద సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో రైతు ఆధార్ కార్డు, సెటిల్‌మెంట్ భూమి పట్టాదారు పాసు పుస్తకం, భూమి వన్-బీ పత్రాలు, బ్యాంకు అకౌంటు పుస్తకం, రేషన్ కార్డుతో పాటు ఆధార్‌కార్డుతో లింకు అయిన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. వీటితో పాటు రైతు పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకుని రైతు సేవా కేంద్రానికి వెళ్లాలి. అక్కడి సిబ్బంది ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. రైతుల మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. ప్రభుత్వం నుంచి రైతులకు అందించే సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమ అయ్యేందుకు బ్యాంకు పుస్తకం తీసుకెళ్లాలి.

ఏపీఎఫ్ఆర్‌తో ఉపయోగాలు

ఏపీఎఫ్ఆర్ కార్డు పొందిన రైతుల పేర్లు ఆయా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ అవుతాయి. రైతుల భూమి, పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకానికి ప్రతిసారి రైతు వెళ్లి దరఖాస్తు చేసుకునే అవసరం లేకుండా ఒక్కసారి ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ అయితే అన్ని పథకాలు రైతులకు అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా పీఎం-కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్సిడీతో అందించే ట్రాక్టర్, టిల్లర్లు, ఉపకరణాలు, పరికరాలు రైతులకు అందుతాయి. అంతే కాకుండా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ, కందులు, ఉలవలు, మొక్కజొన్న విత్తనాలు సకాలంలో, సక్రమంగా పంపిణీకి ఏపీఎఫ్ఆర్ ఉపయోగపడుతాయి. వీటికి తోడు సబ్సిడీతో అందించే సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు నేరుగా అందేందుకు అవకాశం ఉంది. ఇవి ఇలా ఉండగా కరువు, వర్షాభావంతో పంటలు నష్టపోతే క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ పరిహారాలు కూడా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసేందుకు ఏపీ ఎఫ్ఆర్ ఉపయోగపడుతుంది. ఇలా ఏపీఎఫ్ఆర్ కార్డు వలన సమయం, పేపర్లు వృథా కాకుండా ఆధునిక పద్ధతిలో రైతులకు అన్ని విధాలా ఉపయోగాలు అందనున్నాయి.

సెటిల్‌మెంట్ భూములున్న రైతులే అర్హులు

జిల్లాలో ఏపీఎఫ్ఆర్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం పలు నిబంధనలను అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో సెటిల్‌మెంట్ భూములున్న రైతులకే ఏపీఎఫ్ఆర్ కార్డులు మంజూరు చేస్తారు. భూమి వన్-బీ, పాసుపుస్తకాలు, ఖతా నెంబర్ వున్న వారికి మాత్రమే తొలుత రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. జిల్లాలో సుమారు 1.80 లక్షల మంది రైతులకు ఖాతాలు ఉండగా వీరికి మాత్రమే ఏపీ ఎఫ్ఆర్ కార్డు జారీ ప్రక్రియ జరుగుతోంది. మిగిలిన డీకేటీ భూములు ఉన్న రైతులకు మాత్రం వచ్చే ఆరు నెలల్లో ప్రభుత్వం ఇచ్చే మార్గదర్శకాల మేరకు ఏపీఎఫ్ఆర్ నెంబర్ మంజూరు చేసే అవకాశం ఉంది. ఇకపోతే కౌలు రైతులకు మాత్రం ఈ సౌకర్యం అందుబాటులోకి రాదు, కేవల కౌలు రైతులకు ఇచ్చే పాత గుర్తింపు కార్డులతోనే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందనుంది.



వివరాలు నమోదు చేస్తున్న ఆర్ఎస్‌కే సిబ్బంది

రైతులకు మంచి అవకాశం

రైతులకు ఇంది మంచి అవకాశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రూ.6 వేలు, రూ.14 వేల పీఎం కిసాన్, సుఖీభవ పథకాలు అందాలంటే రైతులు తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ కార్డులు తీసుకోవాలి. వీటితో పాటు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులు తీసుకోవచ్చు. ఈనెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా ఏపీఎఫ్ఆర్ కార్డులు పంపిణీ చేసే ప్రక్రియలో ఆరో స్థానంలో ఉంది.

- చంద్రానాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, రాయచోటి

గండికోట ప్రాజెక్టులో బోటింగ్ ఎప్పుడో...

చుట్టూ కొండల మధ్య కృష్ణాజలాలతో నిండుకుండలా దర్శనమిస్తున్న గండికోట ప్రాజెక్టు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇక్కడి వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. సొరంగం ద్వారా ప్రాజెక్టులోకి నీళ్లు వచ్చే దృశ్యం పర్యాటకులను కట్టిపడేస్తుంది. ఈ ప్రాంతంలో బోటింగ్ సౌకర్యం కోసం పర్యాటకులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూపులు చూస్తున్నా గత వైసీపీ ప్రభుత్వం దీని గురించి అసలు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అయినా స్పందిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

- పర్యాటకుల ఎదురుచూపులు
- పట్టించుకోని గత వైసీపీ ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వంలోనైనా అమలయ్యేనా..

కొండాపురం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు గండికోట ప్రాజెక్టు గుండెకాయలాంటిది. 26.85 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు కరువు బారిన పడకుండా జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటోంది. జీఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా గండికోటకు కృష్ణాజలాలు వస్తాయి. కృష్ణాజలాలు గండికోట ప్రాజె క్టులోకి చేరేందుకు కొండలు అడ్డం ఉండటంతో సొరంగాన్ని నిర్మించారు. మైలవరం మండలం లింగా పురం నుంచి గండికోటప్రాజెక్టు వరకు 5.5 కిలోమీటర్లు సొరంగాన్ని నిర్మించారు. ఈ సొరంగ మార్గం ద్వారా కృష్ణాజలాలు గండికోట ప్రాజెక్టులోకి నీళ్ల వచ్చే దృశ్యం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.


రెండుకొండల మధ్య కృష్ణాజలాలతో కళకళలాడుతున్న గండికోట జలాశయం

బోటింగ్ ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి

గండికోట ప్రాజెక్టు పర్యాటకంగా అభివృద్ధి చెందాలంటే బోటింగ్ ఏర్పాటు తప్పనిసరి. ఇప్పటికే మైలవరం జలాశయంలో బోటింగ్ ఏర్పాటు చేసినా, దానికంటే పెద్దదైన గండికోట ప్రాజెక్టులో ఇంత వరకు బోటింగ్ కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ప్రాజె క్టు కింద 22 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ముంపునకు గురైన ఈ ప్రాంతంలో బ్యాక్‌వాటర్‌తో కృష్ణా జలాలు కనువిందు చేస్తాయి. ఈ ప్రాంతంలో బోటింగ్‌ను ఏర్పాటు చేస్తే గండికోట వెనుక జలాలను ఆస్వా దించవచ్చు. రెండు కొండల మధ్య ఉన్న ప్రాజెక్టునుంచి గండి కోట సౌం దర్యంతో పాటు చుట్టూ ఉన్న అందా లను బోటింగ్ ద్వారా వీక్షించవచ్చు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చెందేనా...

గండికోట ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభు త్వం చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గండికోట ప్రాజెక్టు ప్రాంతంలో వెనుకజలాల్లో బోటింగ్ సౌకర్యం, రిసార్ట్‌లు, వ్యూపాయింట్లు వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే గండికోట ప్రాజెక్టు పర్యాటకంగా అభివృద్ధి చెందేం దుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

బ్రహ్మోత్సవాల నాటికి ఆలయ జీర్ణోద్ధరణ పనులు పూర్తి : జేఈవో


బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

రాజంపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మోత్సవాల నాటికి ఆలయ జీర్ణో ద్ధరణ పనులన్నీ పూర్తి చేస్తామని, టీటీడీ అధికారులు, కడప జిల్లా అధికార యంత్రాంగం తో కలిసి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపా రు. మంగళవారం ఆయన ఒంటిమిట్ట ఆలయంలో జరుగుతున్న జీర్ణోద్ధరణ పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

ఈసందర్భంగా అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లా_డుతూ గర్భాల యంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుంచి 9వ తేదీ వరకు బాలాలయం నిర్వహించామన్నారు. భారత పురావస్తుశాఖ ఆధ్వర్యంలో పున రుద్ధరణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. కడప జిల్లా అధికార యంత్రాం గంతో సమన్వయం చేసుకుని స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఏప్రిల్‌లో నిర్వ హించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఈ సత్యనా రాయణ, ఎలక్ట్రికల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, సదా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫేజ్-1 ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా


ఉత్తమ పర్సంటైల్ సాధించిన నారాయణ కళాశాల విద్యార్థులు

కడప(వినాయకనగర్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కడప నారాయణ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫేజ్-1 ఫలితాలలో సత్తా చాటారు. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి మంచి పర్సంటైల్ సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఎస్.అబ్దుల్ హసీమ్-99.91, బి.వెంకటరామ్‌శరణ్-99.87, బి.జగన్ శ్మరణ్-99.84, ధనుష్-99.77, సి.ఆదిత్యవర్ధన్-99.62, పి.సుధీర్‌కుమార్-99.61, ఎన్.సి.ధీరజ్‌కుమార్-99.47, ఎం.శ్రీ లేఖ-99.29, సి.నితిన్‌రెడ్డి-98.90, ఉమర్-98.83, హసాన్-98.57, అజాన్-98.33, రోహిత్‌రెడ్డి-98.22, పర్సెంటైల్ సాధించారన్నారు. విద్యార్థులు తమ పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఈ ఘన విజయం సాధించి నట్లు తెలిపారు. ఈసందర్భగా విద్యార్థులు మాట్లాడుతూ నారాయణ అకడమిక్ ప్రోగ్రామ్ మరియు అధ్యాపకుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధిం చగలిగా మన్నారు. నారాయణ యాజమన్యానికి, అధ్యాపక బృందానికి మరియు డీజీఎం రామమోహన్‌రెడ్డి, కోర్ డీన్ చంద్రకిషోర్‌రెడ్డి, డీన్ బాలవెంకటరెడ్డి, ప్రిన్సి పాల్స్ మురళీ మోహన్, వెంకటస్వామి, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సౌజన్య, సుమన్, ఏజీఎం చెన్నకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కేశవరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం...


చెక్కును అందిస్తున్న అదనపు ఎస్పీ ప్రకాశ్‌బాబు

కడప క్రైం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని అద నపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాశ్‌బాబు పేర్కొన్నారు. రాజుపాలెం పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ ఎ.వెంకటసు బ్బయ్య కుటుంబానికి పోలీసు వితరణ నిధి నుంచి రూ.2.5 లక్షలు ఆర్థిక సాయం అందించారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ సతీమణి ఎ.రాజేశ్వరికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ దివంగత హెడ్‌కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీ సు అధికారుల సంఘం జిల్లా అధ్య క్షుడు దూలం సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్ పాల్గొన్నారు.

మాతంగి రాజశ్యామలాదేవికి ప్రత్యేక పూజలు


పూజా కార్యక్రమాల్లో పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామి

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపవరం గ్రామంలో కొలువైన రాజశ్యామలాదేవి వార్షికోత్సవంలో భాగంగా 14వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు వేద పండి తులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామి మాట్లాడుతూ దశ మహా విద్యల్లో అమ్మవారు శ్యామలాదేవి ఎంతో సాత్వికరూపంతో కరుణాకటాక్షాలతో అందరినీ దీవిస్తుందన్నారు.

దాల్మియా పరిశ్రమతో నష్టాలపై విచారణ


దుమ్ము, ధూళితో ఎండిన మిరప పంటను పరిశీలిస్తున్న విచారణ కమిటీ సభ్యులు

మైలవరం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): దాల్మియా పరిశ్రమ లో చేపట్టే పేలుళ్ల కారణంగా ఇళ్లు, పంట పొలాలు నష్టపో వడంతో పాటు పరిశ్రమ నుంచి వెలువడే పొగతో అనారో గ్యం పాలవుతున్నట్లు మల్లికార్జున అనే వ్యక్తి లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. ఇందుకు లోకాయుక్త స్పందించి బాధితుల సమస్యలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని దుగ్గ నపల్లె, నవాబుపేట, చిన్నకొమెర్ల గ్రామాల రైతులతో ఉన్న తస్థాయి కమిటీ సభ్యులైన జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, వ్యవసాయశాఖ అధికారులు నాయక్, అనిత, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, జలవనరుల, గనుల శాఖలకు సంబంధించి న అధికారుల బృందం రైతులతో విచారణ చేపట్టింది. మొద ట చిన్నకొమెర్ల రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావే శం నిర్వహించి సమస్యలు విన్న అనంతరం దుమ్ము, ధూళి తో నిండిన పంట పొలాలను పరిశీలించారు. దాల్మియా పరి శ్రమ వలన పంట పొలాల్లో మిరప, పత్తి, శనగ తదితర పంటలపై దుమ్ము, ధూళి పడటంతో కాపు సరిగా రాక లక్ష ల రూపాయలు నష్టపోతున్నామని వారికి వివరించారు. న ష్టపోయిన వారందరికి నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే వర్షాలు ఎక్కువగాపడే సమయంలో వంక ద్వారా వచ్చే నీరు పంట పొలాలపైకి పడి పంటలు దెబ్బతిని నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బ్లాస్టింగ్ వ లన గృహాలు నెర్రలు చీలుతున్నాయని తెలిపారు. నవాబు పేట నుంచి చిన్నకొమెర్లకు వచ్చే మార్గంలో దాల్మియా రైలు గేటు వేస్తే గంటల తరబడి తీయరని, చుట్టుపక్కల గ్రామా ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని అధికారు లకు విన్నవించారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారా యణ, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, పలు శాఖల అధికారు లు, రైతులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులు అరెస్టు

- బంగారు ఆభరణాలు, రెండు బైకులు స్వాధీనం


పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న బైకులను చూపుతున్న ఎస్ఐ చంద్రశేఖర్

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మహి ళల మెడలో గొలుసులు అపహరణ చేసిన ఇద్దరు వ్యక్తు లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారుతో పాటు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం బ్రహ్మంగారిమఠం పోలీసుస్టేషన్‌లో పాత్రికేయులతో ఎస్ఐ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీ మండల కేంద్రంలో ఉన్న మండ్ల నాగమ్మ అనే మహిళ మెడలో నుంచి తాళి బొట్టు సరుడు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని రేకలకుంట్ల రాణిబావి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనం ఆపకుండా వెళ్లడంతో అనుమానం వచ్చి ఇద్దరిని అదుపులోకి తీసుకుని సుమారు ఎనిమి దిన్నర తులం బంగారం, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం వాజ్‌పేయినగర్ గ్రామానికి చెందిన మల్లె భరత్, సీకే దిన్నె మండలానికి చెందిన రాజా అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఏఎస్సై గురప్ప, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

75 చౌకబియ్యం బస్తాలు పట్టివేత


పట్టుబడ్డ చౌక బియ్యం బస్తాలను చూపుతున్న సీఐ

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోపవరం గ్రామ సమీపంలో కేసీ ప్రధాన కాల్వకట్ట వద్ద గల రేకుల ఇంటిలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 75 చౌక బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పురు షోత్తంరాజు తెలిపారు. పక్కాగా అందిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం దాడి చేసి చౌకబియ్యా న్ని స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని ఆర్ఐ కౌశిక్, వీఆర్వోవెంక టసుబ్బయ్య ద్వారా గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు.

గొలుసు లాక్కెళ్లిన యువకుడు అరెస్టు

కడప క్రైం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : కడప నగరం దేవుని కడపలో ఈనెల 4న మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన యువకుడిని అరెస్టు చేసినట్లు చిన్న చౌకు సీఐ ఓబులేసు తెలిపారు. మహారాష్ట్ర నుంచి ఆకాశ్ భాస్కర్ కడపకు వచ్చి రథసప్తమి సందర్భంగా దేవుని క డప వద్ద ఒంటరిగా ఉన్న మహిళ మెడలొ బంగారు గొలుసు లాక్కుని పారిపోయాడు. ఎస్ఐలు రవికుమార్, రాజరాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకాశ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి మూడు తులాలు బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మైలవరం జలాశయంలో ఎన్‌డీఆర్ఎఫ్ విన్యాసాలు


మైలవరం జలాశయం వద్ద ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

మైలవరం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మైలవ రం జలాశయంలో జిల్లా కలెక్టర్, 10వ బెటాలి యన్ ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్నకుమా రి ఆధ్వర్యంలో మోకా ఎక్సర్‌సైజ్ విన్యాసాలను మంగళవారం చేశారు. విపత్తు సంబంధించి ఎ లా కాపాడుకోవాలి, ఎలా రక్షించాలి, ఈత వచ్చి నవారు ఎలా కాపాడాలి, ఈతరానివారి పరిస్థితి ఏమిటి తదితర వాటిపై విన్యాసాలు చేసి చూ పించారు. కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ సీఐ గో పాలకృష్ణ, జలాశయ అధికారులు, సిబ్బంది, వి ద్యార్థులు పాల్గొన్నారు.

ప్రస్తుత ధరలకు అనుగుణంగా నష్టపరిహారం ఇవ్వాలి


- జేసీ వద్ద మొరపెట్టుకున్న భూ నిర్వాసితులు

ప్రొద్దుటూరు రూరల్/ రాజుపాళెం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రొ ద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ మీదుగా మార్కింగ్ వేసి న నేషనల్ హైవే 440 రహదారి స్థలాలకు ప్రభుత్వం ప్రస్తుత ధర లకు అనుగుణంగా నష్టపరిహారం ప్రకటించి.. స్థలానికి బదులుగా స్థలం ఇవ్వాలని భూ నిర్వాసితులు కోరారు. మంగళవారం కొత్తప ల్లె పంచాయతీ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అతిధిసింగ్ భూ నిర్వాసితులతో సమావేశమై ఏవైనా అభ్యంతరాలు తెలపవచ్చని తె లుపవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితులు తమ గో డును విన్నవించుకున్నారు. ఏళ్ల తరబడి కాపాడుకుంటూ వస్తున్న తమ భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధర మార్కెట్ వాల్యూ మధ్య వ్యత్యాసం భూమికి ఆకాశానికి ఉన్నంత ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములకన్నా ఇండ్ల నిర్మాణానికి వేసిన వెంచర్లు, ప్లాట్లతో అభివృద్ధి చెందిన ప్రాంతమని, సెంటు భూమి కొన్ని ప్రాంతాల్లో సుమారు రూ.20 లక్షలకుపైగా మార్కెట్ విలువ ఉందని వివరించారు. కోట్ల రూపాయల భూమిని కోల్పోయి తమపై ఆధారపడిన కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టలేమని వాపోయారు. భూ నిర్వాసితుల ఆవేద న, డిమాండ్లను జాయింట్ కలెక్టర్ రికార్డు చేశామని, అందుకు తగి న నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు తహసీల్దారు గంగయ్య, డిప్యూటీ తహసీల్దా రు సాయినాథరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జాయింట్ కలెక్టర్‌కు తమ గోడు వినిపిస్తున్న బాధితులు

బహిరంగమార్కెట్ ధర కల్పించండి

రిజిస్ట్రేషన్ విలువతో కాకుండా బహిరంగ మార్కెట్ ధర చెల్లించా లని కొరపాడు గ్రామ రైతులు జాయింట్ కలెక్టరు అతిదిసింగ్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం సాయంత్రం కొరపాడు గ్రామ సచివాలయ ఆవరణలో జాతీయ రహదారి 440కి భూమి కోల్పోతున్న రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు రైతులతో మాట్లాడుతూ గత మూడేళ్లుగా భూమి క్రయ విక్రయ ఆధారంగా నష్టపరిహారం అందిస్తామన్నారు, జాతీయ రహదారికి భూములు కోల్పోతున్నే రైతన్నలకు ప్రస్తుతం ఎకరాకు 10.60లక్షలు కాకుండా మరో ఐదు లక్షలు అదనంగా నష్టప రిహారం ఇస్తామని అన్నారు. రోడ్డు పక్కనే పోతున్న భూములకు కొరపాడు రెవెన్యూ గ్రామానికి సంబంధించి వివరాలతో అవార్డు ప్రకటిస్తామన్నారు. ఆ తరువాత మరో కొంత నష్టపరిహారం కోసం కలెక్టరుకు వినతిపత్రం అందించవచ్చని రైతులకు సూచించారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తా మన్నా రు. రైతులు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణానికి తమ గ్రామం దగ్గరలోఉందని ఇక్కడ బహిరంగమార్కెట్ ఎకరాకు 35 నుంచి 40 లక్షల వరకు ధర పలుకుతుందని రైతులు జేసీకి వివరించారు.



రూములు బాడుగకు ఇవ్వబడును
కడప-హైదరాబాద్ జాతీయ రహదారిలోని ఆలం ఖాన్‌పల్లి మెయిన్‌రోడ్‌లో రూములు బాడుగకు ఇవ్వబడును. ఈరూము సైజు 17x55గల రూము బ్యాంకులకుగాని కమర్షియల్ షాపులకు గాని బాడుగకు ఇవ్వబడును. వివరాలకు 96204 56783 సంప్రదించగలరు.
Ajc-000

CHANGE OF NAME
I, ABBANNAGARI RAVI S/O LAKSHUMAIAH D.No.6/29, Botikindapalli Vil., Chintharajupalli Post, Vontimitta Mdl, YSRDt, A.P. hearby chan-ged my Daughter's name as from ABBANNA-GARI KARTHIKA (Old name) to ABBANNA-GARI VIRIKA (New name) as per Aadhar card.
AJC-000

CHANGE OF NAME
I, ABBANNAGARI RAVI S/O LAKSHUMAIAH D.No.6/29, Botikindapalli Village, Chintharaju-palli Post, Vontimitta Mdl, YSR Dt, A.P. hearby changed my Daughter's name as from ABBAN-NAGARI VANNIKA (Old name) To ABBANNA-GARI VINIKA (New name) as per Aadhar card.
AJC-000

CHANGE OF NAME
I,BAILARAJU SHANKAR RAJU(Old name), D.No: 1/449, Utukur Vil. Rajampet Mdl, ANNAMAYYA Dt, A.P. hereby changed my name & Surname as BAIL -RAJU SANKAR RAJU (New name), MY father's Surname as BAILRAJU NARASIMHA RAJU, My Mother's Surname as BAILRAJU ROSAMMA.
AJC-000

CHANGE OF NAME
I, KAKE PENCHALAIAH, R/O. H.NO. 2/225-A, B S NAGAR, RAJAMPET (T) & (M), ANNAMAYYA (DT), A P., HEREBY CHANGED MY DAUGHTER'S NAME AS FROM WARSHINI KAKE (OLD NAME) TO KAKE VARSHINI (NEW NAME).
AJC-000

ముస్లీం వివాహ సంబంధాలు
బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో**, నంద్యాల జిల్లా. సెల్: **87908 44959** (2వ సంబంధాలు కలవు)
AJL-229055

బంగారం కొనబడును
మీబంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులోవున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః **7382114647**
AJA- 226814

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్ : **90105 01122.**
Ajc-230618

SSC మార్క్స్ జాబితా పోయినది
నవరం రెడ్డమ్మ S/o నవరం సుబ్రమణ్యం D.No. 3/17/A, రెడ్డివారిపల్లి, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్యజిల్లా, ఆంధ్రప్రదేశ్, నేను ZP High School (Girls), రైల్వేకోడూరు, అన్నమయ్యజిల్లాలో చదివిన SSC మార్క్సు జాబితానెం. 2122143993/జూన్ 2021 పోయినవి. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

10th/INTER (NIOS)
MPC, Bi.P.C., M.Bi.P.C. C.E.C., H.E.C. కేవలం 5పేపర్లు మాత్రమే. Exams: October. SEA ACADE-MY, Y-Junction, Kadapa. Cell : 99493 93809, 7674090494
Ajc-230625

CHANGE OF NAME
I,Moghal Saleem Baig (Old Name) S/o Mogal Khasim Baig,R/o E-250,RTTP,VV Reddy Nagar, Kalamalla,Yerraguntla,YSR Dist.,A.P. have been changed my name as MOGAL SALEEM BAIG (New Name) S/o Mogal Khasim Baig.
AJC-230624

CHANGE OF NAME
I, ABBANNAGARI RAVI S/O LAKSHUMAIAH D.No.6/29, Botikindapalli Village, Chintharaju-palli Post,Vontimitta Mdl, YSR Dt, A.P. hearby changed my Son's name as from ABBANNA-GARI RAJEED (Old name) to ABBANNAGARI RAM GOUTHAM (New name) as per Aadhar card
AJC-000

CHANGE OF NAME
I, BALAYAPALLE MOHAMMAD WAZID ALI, S/o Bala -yapalle Mahaboob Shareef, R/o D.No:3-69, Muslim Street, Narasapuram (V), SAKN (M), YSR Kadapa Dt, Ap, hereby declare that my name is mentioned as BALAYAPALLE MOHAMMOD WAZID ALI in my Passport (No. T4760403, issued at Hyderabad). My correct name, as per my SSC Memo, is BALAYA-PALLE MOHAMMAD WAZID ALI. Both names refer to the same person. Henceforth, I shall be known as BALAYAPALLE MOHAMMAD WAZID ALI.
AJC-230437

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రీసర్వే పూర్తి చేయాలి



రీసర్వే పనులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ వైఖోం నిదియాదేవి

చిట్వేలి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : రీసర్వే పనులను త్వరగా పూర్తి చేయాలని రాజంపేట సబ్‌కలెక్టర్ వైఖోం నిదియాదేవి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆమె చిట్వేలి తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం గట్టు మీదపల్లెలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మోహన్‌కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు

నిధుల దుర్వినియోగంపై విచారణ

- సర్పంచ్ చెక్‌పవర్ రద్దు
- సహకరించని గ్రామస్తులు

వీరబల్లి, ఫిబ్రవరి11(ఆంధ్రజ్యోతి): నిధుల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో మండలంలోని సానిపాయి గ్రామ సర్పంచ్ చెక్‌పవర్‌ను తాత్కాలికంగా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సానిపాయి పంచాయతీలో పనులు చేయకుండానే నిధులు డ్రా చేశారంటూ టీడీపీ నాయకులు నేతి రమేశ్, నేతి రాంమోహన్, జనసేన పార్టీ నాయకుడు గుగ్గిళ్ల వెంకటేశులు పలుసార్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో, విచారణ చేయాలని ఆయన డీపీవో, పీఆర్ అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు పీఆర్‌డీఈ శ్రీనివాసులు, జేఈ సందీప్ మంగళవారం పంచాయతీలోని అంచలవాండ్లపల్లెలో విచారణ చేశారు. రోడ్డు పనులు చేశారా? లేదా? అని ఆరా తీస్తుండగా, గ్రామస్తులు సమాధానమిచ్చేందుకు నిరాకరించారు. పనులు చేసినవారు, చేయించిన వారు వస్తే సమాధానం ఇస్తామని చెప్పడంతో వారు విస్తుపోయి వెనుతిరిగారు.

విద్యుదాఘాతంతో గిరిజన యువకుడు మృతి

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. మండలంలోని వీవీఆర్‌కండ్రిక పంచాయతీ లక్ష్మీపురం గిరిజన కాలనీకి చెందిన నవీన్ సోమవారం పొలం పనులకు వెళుతుండగా దారిలో పొలానికి కంచెగా వేసిన విద్యుత్ తీగలు తగిలి చనిపోయాడు. మంగళవారం రైల్వే కోడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. మాజీ సర్పంచ్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

సిద్దవటం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడేందుకు కారణమైన కారు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బాబయ్య తెలిపారు. శనివారం సాయంత్రం కారు ఢీకొనడంతో సిద్దవటం ఆకుల వీధికి చెందిన రైతు చలపాటి రామసుబ్బయ్య తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్షతగాత్రుడి కుటుంబ సభ్యురాలు భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు మంగళవారం పొట్టిశ్రీరాములు జిల్లా మర్రిపాడు మండలం జూకుంట గ్రామానికి చెందిన కొండలరావుపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

నీటిశుద్ధి యంత్రాల తనిఖీ

పెనగలూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 46 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాలను మంగళవారం ప్రభుత్వ ప్రతినిధి సాయికుమార్ తనిఖీ చేశారు. గతంలో ఒక కాంట్రాక్టర్ నీటిశుద్ధి యంత్రాలను అమర్చి, వాటిని వినియోగించే విధానం వివరించ కుండానే వెళ్లిపోయారు. తనిఖీ అధికారి వాటి పనితీరును పరిశీలించగా చాలాచోట్ల వాటిని ఎలా ఉపయోగించాలో తెలియక అలాగే ఉంచుకున్నామని తెలిపారు. తనిఖీల్లో బయటపడిన సమస్యలను అధికారులకు వివరిస్తామన్నారు.

పేరుకుపోయిన నిర్లక్ష్యం!

- అపరిశుభ్రంగా తాగునీటి ట్యాంకు పరిసరాలు
- ఎస్సీ కాలనీవాసులకు తప్పని ఇబ్బందులు



తాగునీటి ట్యాంకుపై పేరుకుపోయిన నాచు

సిద్దవటం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : నిర్వహణ లేకపోవడంతో తాగునీటి ట్యాంకు పరిసరాలు అపరిశుభ్రంగా మారి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని మండలంలోని జంగాలపల్లె గ్రామం ఎస్సీ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో 70 కుటుంబాలు ఉండగా, కాలనీకి తాగునీరు సరఫరా చేసేందుకు నిర్మించిన తాగునీటి ట్యాంకుకు రంధ్రం ఏర్పడడంతో నీరు వృథా అవుతోందిద. దీంతో ఆ ప్రాంతమంతా బురదమయమై అపరిశుభ్రంగా మారింది. దీంతో దోమలు పెరిగిపోయి నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోందని ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. . ట్యాంకు చుట్టూ నిరంతరం నీరు నిలువ ఉండడంతో నాచు పెరిగిపోయి దుర్వాసన వస్తోంది. తాగునీటి ట్యాంకు నిర్వహణపై పంచాయతీ అధికారులకు ఇంత అలసత్వం ఏమిటని ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దోమల నివారణను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం వైద్యసిబ్బంది ఫ్రైడే డ్రైడే ప్రోగ్రాం నిర్వహిస్తున్నా, ఒక్కసారి కూడా ఇటువైపు రాలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి వృథాను అరికట్టి, ట్యాంకు పరిసరాలను శుభ్రం చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ సెక్రటరీ జానకిమాట్లాడుతూ జంగాలపల్లె ఎస్సీ కాలనీలో తాగునీటి ట్యాంకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎల్ఐసీలో నియామకాలు చేపట్టాలి



రాజంపేట ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

రాయచోటి టౌన్, ఫిబ్రవరి11(ఆంధ్రజ్యోతి): లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో మూడు, నాలుగు తరగతి నియామకాలను చేపట్టాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆదినారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎల్ఐసీ బ్రాంచ్ ఆఫీస్ ఎదుట భోజన విరామ సమయంలో ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నేతలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా ఎల్ఐసీలో నియామకాలు లేవన్నారు. సంస్థ ఉద్యోగుల్లో 86 శాతం మందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) ప్రాతినిధ్యం వహిస్తోందని, బ్యాంకుల్లో సాధారణ బీమా రంగంలో, ఇతర రంగాల్లో ఇచ్చినట్టుగా తమ సంఘానికి కూడా గుర్తింపు పునరుద్ధరించాలన్నారు. లేని పక్షంలో ఫిబ్రవరి 20న దేశవ్యాప్తంగా గంటపాటు సమ్మె చేయనున్నట్లు తెలిపారు అనంతరం బ్రాంచ్ మేనేజర్ మణి వన్నన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ నాయకులు గిరిధర్, వేణుగోపాల్‌రాజు, కల్యాణ్‌కుమార్, సువర్ణ, మధుసూదన్‌రాజు, రామకృష్ణమరాజు, లక్షుమయ్య, జయరాం, విజయకుమార్, హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఉద్యోగులు నిరసన ప్రదర్శించారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి రామకృష్ణారెడ్డి, బ్రాంచ్ మేనేజర్ సుభాస్‌చంద్ర సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బివెంకటసుబ్బయ్యకు వినతిపత్రం సమర్పించారు. యూనియన్ నాయకులు గంగాధర్, రాఘవేంద్ర, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నా మనోభావాలను దెబ్బతీశారు

- మండల వైసీపీ అధ్యక్షుడిపై జనసేన వీర మహిళ ఫిర్యాదు



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న రెడ్డిరాణి

సుండుపల్లె, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): తన మనోభావాలు దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన సుండుపల్లె మండల వైసీపీ అధ్యక్షుడు రామస్వామి రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ జనసేన వీర మహిళ రెడ్డిరాణి మంగళవారం సుండుపల్లె పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. వైసీపీ అరాచకాలను ప్రశ్నించినందుకు తన వ్యక్తిగత జీవితాన్ని అవహేళన చేశారని ఆమె తెలియజేశారు. ఫేమస్ అయ్యేందుకే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించానని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రామస్వామిరెడ్డి ప్రకటన పేరుతో వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేసిన అడ్మిన్లు, ఇతరులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి

వీరబల్లి/ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం వివరాలు నమోదు చేయించుకోవాలని జేడీఏ చంద్రానాయక్ తెలిపారు. ఆయన సోమవారం సానిపాయి పంచాయతీలో పొలంబడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరైతు పట్టాదారు పాసుపుస్తకం, 1బి ఆధార్ కార్డు, ఆధార్‌కార్డు లింకు కలిగిన మొబైల్ తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు, రుణాలు, రాయితీ, రైతు భరోసా వంటివి సత్వరమే అందించేందుకు ఈ విధానాన్ని తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతి ఆంజనేయులు, మండల వ్యవసాయశాఖ అధికారులు స్వాతి, రైతు భరోసా సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఓబులవారిపల్లెలో వ్యవసాయాధికారి మల్లిక అవగాహన కల్పించారు.

కూలీలకు వంద రోజులు పని కల్పించాలి

రామాపురం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పనులు కల్పించాలని ఉపాధి పీడీ వెంకటరత్నం ఆదేశించారు. మండలంలోని నల్లగుట్టపల్లిలో ఉపాధి పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 58 వేల మంది ఉపాధి కూలీలు పనిచేస్తుండగా, 38 వేల ఎకరాల్లో పండ్ల తోటలను సాగు చేస్తున్నా రన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన రైతులు ఉంటే పండ్ల తోటలు పెంచుకోవచ్చునన్నారు. ఉపాధి పనులు కావాల్సిన కూలీలకు పనులు కల్పిస్తామన్నారు. కూలీలు వలస వెళ్లకుండా ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఫారంపాండు పనులు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఏపీవో పెంచలయ్య, ఈసీ శివయ్య, టీఏలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

నందలూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్‌లో భాగంగా మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 51 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ శరత్‌కమల్, డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టు డాక్టర్ మస్తానమ్మ మాట్లాడుతూ గర్భిణులకు బీపీ, రక్త పరీక్షలు చేసి, గుర్రపు వాతం, మధుమేహం, థైరాయిడ్, గుండెజబ్బులు ఉన్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసి, మందులను పంపిణీ చేశామన్నారు. అనంతరం రాయల్‌సేవా సమితి అధ్యక్షుడు గంగనపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. సూపర్‌వైజర్ సునీల్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, రాయల్‌సేవా సమితి సభ్యులు హరి, భరత్, పెంచలయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో సైన్స్ ఫెయిర్

రాజంపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఈ నెల 28న సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. సైన్స్ ఇన్ యాక్షన్ సెలబ్రేటింగ్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ డిస్కవరీ అను ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో హైస్కూల్, ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ విద్యార్థులందరూ పాల్గొనవచ్చన్నారు. తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి రూ.3 వేలు,రూ.రూ 1500 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ డి.స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు డాక్టర్ ఎం.ప్రమోద్‌కుమార్ 9493384398, డాక్టర్ పి.అనిత 9908344380 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో యు. నరసింహులు వారి బృందం పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణపై కళాశాల యాజమాన్యం కార్యదర్శి డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, కోశాధికారి చొప్పా అభిషేక్‌రెడ్డి, ఛైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి అభినందించారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి

సిద్దవటం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం-1 గ్రామ సచివాలయంలో మంగళవారం డివిజనల్ పంచాయతీ అధికారి విజయభాస్కర్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018-19 సంవత్సరానికి సంబంధించి నిధుల దుర్వినియోగంపై గత ఏడాది డిసెంబరు 15న ఎస్‌కేఆర్ నగర్‌కు చెందిన గంజి సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు 2018-19కి సంబంధించి పంచాయతీ తీర్మానం రిజిస్టర్, ఎం బుక్, క్యాష్ రిజిస్టర్ సంబంధిత పత్రాలు స్వాధీనం చేసున్నామని, వాటిని పరిశీలించి నివేదిక సమ ర్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో విశ్వనాథ్‌రెడ్డి, మండల విస్తరణాధికారి మెహతాజ్ యాస్మిన్, గ్రామ పంచాయతి సెక్రటరీలు లక్ష్మీనరసయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

హద్దుల మేరకే చదును చేశారు : ఆర్డీవో



వంక ఎదురుగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రెవెన్యూ సిబ్బంది

సిద్దవటం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రానికి సమీపంలోని కడప- పోరుమామిళ్ల రహదారిలోని వంకను కడప ఆర్డీవో మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసీల్దారు మాధవీలత మాట్లాడుతూ సర్వే నంబరు 370, 754/1, 54/2లోని భూమితో పాటు. హద్దులను, ఆర్ఎస్ఆర్‌ను ఆర్డీవో తనిఖీ చేసి, ఆ ప్రాంతంలో ఎటువంటి అక్రమాలు జరగలేదని, ల్యాండ్ కన్వర్షన్ కోసం సమర్పించిన భూమి పత్రాలు పరిశీలించామని, రెవెన్యూ హద్దులు ప్రకారమే భూమి చదును చేస్తున్నాడు తప్ప ఇక్కడ ఎటువంటి అక్రమాలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శంకర్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌బాబు, వీఆర్వో కేశవులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి పూజలు

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): స్థానిక భుజంగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సుబ్రహ్మణ్య స్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుందాం

- సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నేత శంకర్

రాయచోటిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుందామని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శంకర్ పిలుపునిచ్చారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని ఎన్జీవోహోంలో ఆ పార్టీ అన్నమయ్య జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శంకర్, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బంగార్రావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉదయ్‌కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తున్నారన్నారు. కుంభమేళాలో మరణాలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో హిందూ మతాన్ని రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను, సూ పర్‌సిక్స్ పథకాలను అమలు చేయని ఉధృతమైన ఉద్యమాన్ని నిర్మిస్తుందని హెచ్చరించారు. అనంతరం అన్నమయ్య జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి గా కామ్రేడ్ మాములూరి విశ్వనాథ్, కమిటీ సభ్యుడుగా సిగిచెన్నయ్య, పీ. రమణ, ఎం. సుజాత, ఎం. రఘునాథ్ నాయుడు, నీలావతి, జయసింహ, ఆంజనేయులు, తుమ్మల లవకుమార్, సుబ్బయ్య, వెంకటేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు రమణయ్య, ఓబయ్య, నాయకు రాలు సుబ్బమ్మ, రాయచోటి, కోడూరు, పీలేరు, తంబళ్లపల్లె ప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయిస్తాం: ఈవో



దీక్ష విరమింపజేస్తున్న ఈవో ప్రసాద్‌రావు

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వాహనాల పార్కింగుకు స్థలాన్ని కేటాయిస్తామని రైల్వే కోడూరు పంచాయతీ ఈవో ప్రసాద్‌రావు హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు పందుగోల మణి, ఏఐటీయూసీ అధ్యక్షుడు తుమ్మల రాధాకృష్ణయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం నేత ఎం. జయరామయ్య అధ్యక్ష తన సామూహిక రిలే దీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మంగళ వారం పంచాయతీ ఈవో ప్రసాద్‌రావు, వార్డు సభ్యుడు పోతురాజు నవీన్ దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించారు. పది రోజుల్లో పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చి, దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమం లో మండల సీపీఐ కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎం. గంగాధర్, నాయకులు రమణయ్య, వెంకటరమణ, ఎం. వెంకటరమణ, గోపాల్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణ తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రామలక్ష్మి

సుండుపల్లె, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సమాజంలో రాణించాలంటే చదువుతో పాటు క్రమశిక్షణ తప్పనిసరి అని చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి (పీవోఐసీ) రామలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ స్కూల్‌ను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. పోక్సో చట్టంపైన అవగాహన కల్పించారు. పాఠశాలకు వెళ్లే దారిలో లేదా పాఠశాలలో ఎవరైనా అసభ్యకరంగా ప్రవ ర్తిస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. 18 ఏళ్లు నిండక ముందే బాలికలకు వివాహం చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఐటీ పవర్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాంమోహన్, మహిళా పోలీసు మమత, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

సిద్దవటం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో సాక్ష్యం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ ఎన్విరాన్మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. వివాహం చేసేందుకు మహిళలకు 18 ఏళ్లు, పురుషులకు 21 ఏళ్లు నిండి ఉండాలన్నారు. పిల్లలతో ఇళ్లలో పనిచేయించుకోవడం నేరమని తెలియజేశారు. అంగన్వాడీ టీచర్ సరోజినిదేవి తదితరులు పాల్గొన్నారు.

నందలూరు : బాల్య వివాహాలు చేయడం నేరమని పానెల్ న్యాయవాది వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం నాగిరెడ్డిపల్లె పంచాయతీలో బుద్ధిమాంద్యంతో పుట్టిన పిల్లలకు, చేయించా ల్సిన చికిత్సపై ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు ప్యానెల్ న్యాయవాది వి.వినయ్‌కుమార్ తెలిపారు. పారా లీగల్ వాలంటరీ గోపీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

సుండుపల్లె, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దినేనికాల్వ గ్రామ పంచాయతీ తోటమాలపల్లెలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆ గ్రామానికి చెందిన రెడ్డెయ్య మంగళవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్, సుండుపల్లె ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో సుమారు 65 కుటుంబాలున్నా, కనీసం ట్యాంకు కానీ, తాగునీటి కొళా యిలు కానీ ఏర్పాటు చేయలేదని, సమస్య పరిష్కరించి పుణ్యం కట్టుకోవాలని వినతిపత్రంలో కోరారు.

వైద్య ఖర్చులకు 'మానవత' ఆర్థిక సాయం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మెదడు, ఊపిరితిత్తుల్లో సమస్యతో 9 నెలలుగా బాధపడుతున్న వరప్రసాదు అనే వ్యక్తికి మంగళవారం రూ.17 వేలు ఆర్థిక సాయం అందించినట్లు మండల మానవత అధ్యక్షుడు డాక్టర్ షఫీనాయక్, కేంద్ర కమిటీ సభ్యుడు ప్రసాదుయాదవ్, ఛైర్మన్ బాలసుబ్రమణ్యం, బాధితుడి కుమారుడు వంశీకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుడు రూ. 50లక్షలు ఖర్చు చేసినా వ్యాధి నయం కాలేదని, ప్రస్తుతం తిరుపతిలోని నారాయణాద్రి హస్పిటల్ చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు శివయ్య, శివశంకర్‌రెడ్డి, కృష్ణచైతన్యరెడ్డి, వీవీ రమణరావు తదితరులు పాల్గొన్నారు

నేడు కందుకూరి గురుస్వామి తిరునాళ్లు

సంబేపల్లె, ఫిబ్రవరి11(ఆంధ్రజ్యోతి): మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం వీరబల్లి మండలం గడికోట గ్రామం యడపల్లి సమీపంలోని పాలకొండపై వెలసిన గురుస్వామి ఆలయం వద్ద తిరునాళ్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు పూజలు, అభిషేకాలు, 8 గంటలకు పంచలింగాల కోన గురుస్వామి వారి దర్శనం , 2 గంటలకు అన్నదానం, 5 నుంచి 6 వరకు టిప్పుల అచ్చమ్మ ఇంటి నుంచి రథోత్సవం, రాత్రికి 9 గంటలకు వీరబ్రహ్మం వారి జీవిత చరిత్ర హరికథా కాలక్షేపం నిర్వహిస్తున్నారు. 13వ తేదీ ఉదయం 2 గంటలకు సంతానం లేని మహిళలు వరపడుట, 4 గంటల నుంచి విద్యుత్ దీపాలంకరణ, డప్పు వాయిద్యాలతో చాందినీ బండ్ల మెరవణి, 5.30 గంటలకు అగ్నిగుండ ప్రవేశం నిర్వహిస్తారు.

విద్యా సామగ్రి పంపిణీ

పుల్లంపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పదో తరగతి విద్యార్థులకు సర్వజన సేవాసమితి సభ్యులు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎంఈవో చక్రధర్‌రాజు చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతి అందజేశారు. మండల టీడీపీ ఉపాధ్య క్షుడు చంద్రశేఖర్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): వైవీయూ డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. బీఎస్సీ కంప్యూటర్స్‌లో పోలి పల్లవి, పోతురాజు ప్రత్యూష, పోతురాజు పూజిత, షేక్ ఆయేషా, షేక్ మునీరా, బీకాం కంప్యూటర్స్ లో గాధంశెట్టి మౌనీషా, పలిగిల జస్వంత్, 10 కి 10 జీపీఏ సాధించినట్లు వివరించారు. బీఎస్సీ బాటనీలో షేక్ రబియా 9.75, షేక్ నజీం 9.70, జాస్మిన్ 9.5, జి. లక్ష్మీప్రసన్న 9.5 జీపీఏ, సాధించినట్లు తెలిపారు. 9 జీపీఏ కంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 99 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి. శ్రీనివాసులు, ఎస్ఎన్ శ్రీనివాసులు, కంచిరాజు చంగల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథాలయ హుండీ ఆదాయం రూ. 4.96 లక్షలు

నందలూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సౌమ్యనాథస్వామి ఆలయానికి హుండీ ద్వారా 4,96,338 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. మంగళవారం హుండీలోని కానుకలు లెక్కించామ న్నారు. ఒక నెల రోజులకు ఈ మేరకు ఆదాయం వచ్చిందన్నారు. ఈమొత్తాన్ని బ్యాంకులోని ఆలయ ఖాతాలో జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గురుస్వామియాదవ్, విజిలెన్స్ అధికారి భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్‌కు నివాళులు

రాజంపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పండిట్ దీన్‌దయాళ్ వర్ధంతి సందర్భంగా రాజంపేట పార్లమెంట్ బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్, జిల్లా ప్రధాన కార్యాదర్శి కృష్ణయాదవ్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా కార్యదర్శి నరేంద్రరాజు, మండల అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు రమణ, మాజీ సర్పంచ్ తోట రామయ్య తదితరులు పాల్గొన్నారు.



మామిడి పూత వచ్చిందోచ్..!



- ప్రతికూల వాతావరణంతోనే...
- దిగుబడి ఆలస్యం అవుతుందని రైతుల్లో ఆందోళన

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మామిడి పూతలు సాధారణంగా డిసెంబరు మాసంలో వస్తుంటాయి. కానీ ఈ ఏడాది ప్రతికూల వాతావరణంతో పూతలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో దిగుబడి ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పలుసార్లు వర్షాలు కురవడంతో పిచికారీ చేసిన మందులతో ఫలితాలు లేకుండా పోయాయని రైతులు అంటున్నారు. మామిడి డిసెంబరు మాసంలో పూతలు వచ్చి ఫిబ్రవరి నెలకు పిందె సైజు కాయలు వచ్చి ఉండాలి. అలాంటిది ప్రస్తుతం పూత దశలోనే ఉంది. దీంతో కాయలు ఏప్రిల్ మాసం ఆఖరికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో విజయవాడ, చిత్తూరు, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన మామిడి కాయలు మార్కెట్‌లోకి ముందుగానే వచ్చేస్తాయని, ఇక రైల్వేకోడూరు మామిడి కాయలకు డిమాండ్ ఉంటుందా లేదా అన్న సందేహం రైతులు, వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది.

రైల్వేకోడూరు, పెనగలూరు, పుల్లంపేట, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లో అత్యధికంగా మామిడి తోటను రైతులు సాగు చేస్తున్నారు. ఈ సాగుకు ఎకరాకు రూ.60 వేల వరకు రాగా, ఆదాయం రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుంది. రకాన్ని బట్టి సంవత్సరానికి రెండు కాపుల దిగుబడి ఉంటుంది. కాగా మొదట నియోజకవర్గ వ్యాప్తంగా శెట్టిగుంట నుంచే మామిడి పూతలు మొదలవుతాయి. ఆలస్యమైనా శెట్టిగుంట నుంచే మామిడి పూతలు ఈ ఏడాది కూడా ప్రారంభమయ్యాయి. ఎందుకంటే శెట్టిగుంట ప్రాంతం అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉంటుంది. నీరు, నేలల స్వభావం, రైతుల శ్రమ తదితరవి ఇక్కడ కలసి వస్తాయి. దీంతో పాటు రసాయనిక ఎరువులు తగ్గించి, ఎక్కువగా జీవన ఎరువులు వినియోగం చేయడంతో ఇక్కడ ముందుగా పూతలు వస్తాయని రైతులు అంటున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఖాదర్, పులిహోరా, తోతాపూరి, నీలం, మల్లికా, బేనీషా, మాల్గోవా, నూనెపసందు, రెడ్డీపసందు, కాలేపాడు, నాటు రకాలు, ఊరగాయ రకాల మామిడిని రైతులు సాగుచేస్తున్నారు. రైల్వేకోడూరులో సుమారు 45 మామిడి మండీలు ఉన్నాయి. ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు రైతులు, వ్యాపారులు ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడ పండించే మామిడి రుచి, రంగు, వాసన ఉంటుంది. అందువల్ల దక్షిణ భారతదేశంలోనే రైల్వేకోడూరు మామిడికి పేరు ఉంది. ఢిల్లీ, ముంబై, తమిళనాడు, కేరళ, ఆగ్రా తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు రైల్వేకోడూరుకు వచ్చి మకాం వేసి వ్యాపారం చేస్తారు. సీజన్‌లో సుమారు రూ.100 కోట్లకు పైబడి వ్యాపారం సాగుతుంది. గుత్తి, గుంతకల్లు, ఆళ్లగడ్డ, నంద్యాల, కడప, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి కూలీలు సీజన్‌లో ఉండి పనులు చేస్తారు. సుమారు వెయ్యి మంది కూలీలు వస్తారు. చాలా మంది రైతులు ఆర్గానిక్‌తో మామిడి పంటను సాగు చేస్తున్నారు. మరి కొందరు ప్రకృతి పరంగా లభించే వాటితో మొక్కలకు అందిస్తున్నారు. రసాయనిక ఎరువులు కొద్దిగానే వాడుతున్నారు. మందులు చాలా మంది వేపనూనెను పిచికారీ చేస్తున్నారు. దీంతో కాయలకు మచ్చరాదని రైతులు అంటున్నారు.

రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట ప్రాంతంలో వచ్చిన మామిడి పూత



మామిడిపై ఆశలు పెట్టుకున్నాం

ఈ ఏడాది మామిడిపై ఆశలు పెట్టుకున్నాం. కానీ ఆలస్యంగా పూతలు వచ్చాయి. దిగుబడులు బాగా వస్తాయని అనుకుంటున్నాము. ఇప్పటికే సాగు కోసం ఎకరాకు రూ. 60 వేలు ఖర్చు చేసి ఉన్నాం. కాయలు వచ్చే సమయానికి డిమాండు ఉంటే రైతులు పెట్టిన పెట్టుబడి వస్తుంది. లేదంటే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది.

- చంద్ర, రైతు, శెట్టిగుంట

మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

-ఎన్.వెంకటరమణ, ఆదర్శ రైతు, శెట్టిగుంట



మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి. కోతలు పూర్తి కాగానే కొమ్మ కత్తిరింపులు జరిగిపోవాలి. ప్రతి ఏటా సెప్టెంబరు మాసంలో ఎరువులు వేసుకోవాలి. గ్రామీణ ప్రాంతంలో లభించే వేప ఆకు, గానుగ పిండి, దిబ్బ ఎరువు తదితర వాటిని సేకరించి పాదుల్లో వేసుకోవాలి. మల్టీ విటమిన్ పరంగా ఉన్న మందులు పిచికారీ చేసుకోవాలి. దీంతో మామిడి చెట్లకు పోషకాలు అందుతాయి. కాపు పుష్కలంగా అందుతుంది. దిగుబడులు బాగా అందుతాయి. వేపనూనె మామిడికి పిచికారీ చేస్తే కాయకు మచ్చలు ఏర్పడకుండా ఉంటుంది.

భూముల యూనిక్ ఐడీ కోసం
నమోదు చేసుకోండి



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

రామాపురం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ భూముల యూనిక్ ఐడీ కోసం పట్టాదారు పాసుబుక్కు లేదా వన్‌బీ, ఆధార్ కార్డుతో లింకు ఉన్న ఫోన్ నెంబర్ రైతు సేవ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్టపల్లి రైతు సేవ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగం డిజిటలైజేషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడీ) ఇస్తుందన్నారు. సొంత భూములు గల రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న వివిధ పథకాలు, రాయితీలు, సేవలు పొందాలంటే రైతు ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, ఏఈవో కవిత, రైతు సేవ కేంద్రం సిబ్బంది లక్ష్మీదేవి, రైతులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది

- జిల్లా రవాణా శాఖాధికారి ప్రసాద్

రాజంపేట టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రులు జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుందని జిల్లా రవాణాశాఖాధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం అన్నమాచార్య యూనివర్సిటీలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఆయన ప్రసంగించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ , కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనం నడిపేటపుడు అతి వేగం, మద్యం మత్తు, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం ప్రమాదకరమన్నారు. వీటిని నివారిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునన్నారు. రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. రాజంపేట మోటారు వాహనాల తనిఖీ అధికారి వినోద్‌కుమార్, మన్నూరు సీఐ అలీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ తదితరులు మాట్లాడారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రసాద్

చెరువును ఆక్రమించారని ప్రహరీ తొలగింపు

రాజంపేట టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయానికి సంబంధించిన ప్రహరీ చెరువు ఆక్రమణలో ఉందని రాజంపేట తహశీల్దారు పీరుమున్నీ ఆధ్వర్యంలో దానిని తొలగించారు. చెరువును ఆనుకుని 1.50 ఎకరాల్లో ప్రహరీని నిర్మించారని సర్వే చేసి ఆక్రమణ జరిగిందని నిర్ధారించి సోమ, మంగళవారాల్లో ఎక్స్‌కవేటర్‌తో దానిని తొలగించారు. ఇటీవల చెరువు ఆక్రమణ జరిగిందంటూ చుట్టుపక్కల గ్రామస్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో సర్వే చేసి చెరువు ఆక్రమణకు గురైన ప్రాంతంలో నిర్మించిన గోడను తొలగించారు. సర్వేనంబరు 1082లో ఈ ఆక్రమణ జరిగినట్లు గుర్తించి తొలగించినట్లు తహశీల్దారు పీరుమున్నీ తెలిపారు. వీఆర్వో, సర్వేయర్, ఆర్ఐ తదితరులు ఈ గోడ కూల్చే కార్యక్రమంలో తహశీల్దారుతో కలిసి పాల్గొన్నారు.



చెరువును ఆక్రమించి కట్టిన ప్రహరీని తొలగిస్తున్న దృశ్యం

ఆక్రమణపై సమగ్ర సర్వే చేయాలి

అన్నమాచార్య యూనివర్సిటీ వారు ఆక్రమించిన భూములపై సమగ్ర విచారణ చేసి తొలగించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేశ్‌నాయుడు డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా ఒకటి రెండు చోట్ల గోడలను తొలగించిన మాత్రాన ఆక్రమణలు పోవని, దీనిపై సమగ్ర విచారణ చేసి వారు ఆక్రమించిన భూములన్నింటిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తహసీల్దార్లు, సర్వేశాఖ సిబ్బంది, వీఆర్‌వోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే, రెవెన్యూ సదస్సుల అర్జీలు, పీజీఆర్ఎస్ అర్జీలు, ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలు, తదితర అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని, తహసీల్దార్లందరూ ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను వీఆర్‌వోలతో, గ్రామ స్థాయి సర్వేయర్లతో సమీక్ష జరిపి అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. పలు మండలాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వే గురించి మాట్లాడుతూ మండల సర్వేయర్లు అందరూ దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న రీసర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్‌వో మధుసూదన్‌రావు, సబ్‌కలెక్టర్లు, ఆర్డీవో సర్వే శాఖ ఏడీ, తహసీల్దార్‌లు, రెవెన్యూ శాఖ సిబ్బంది, సర్వేశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకుంటున్నట్లు
జనసేన నాయకుడి వీడియో

- ఫోన్ స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి
- గాలింపు చేపట్టి ఆచూకీ కనుగొన్న పోలీసులు

కలికిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమస్యలతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని వీడియో పోస్టు చేసి ఫోన్ స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన జనసేన నాయకుడి ఆచూకీని పోలీసులు ఎట్టకేలకు కనుగొన్నారు. వివరాలిలా ఉన్నాయి. జనసేన మండల నాయకుడు అస్లామ్ స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు సబ్ కాంట్రాక్టు పొందాడు. మదనపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో స్మార్ట్ మీటర్లు బిగించే పనిని చేపట్టాడు. హైదరాబాదుకు చెందిన కాంట్రాక్టు సంస్థ అపర్ణ ఓవర్సీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తరఫున స్మార్ట్ మీటర్లు బిగించే పని నవంబరు నుంచి మొదలు పెట్టాడు. ఈ పనుల కోసం రూ.13.50 లక్షల బిల్లులు అస్లామ్‌కు అపర్ణ సంస్థ చెల్లించాల్సి ఉంది. ఎన్ని రోజులైనా బిల్లులు రాకపోడంతో స్థానికంగా కూలీలకు సర్దుబాటు చేయలేక ఆర్థిక సమస్యల్లోకి వెళ్లాడు. మంగళవారం తన సమస్యలకు సంబంధించి అస్లామ్ వీడియోను రికార్డు చేసి జనసేన గ్రూపులో పోస్ట్ చేశాడు. బిల్లులు రాకపోవడంతో తాను ఆత్మహత్య చేసుకోవడం మినహా మార్గం లేదని ఈ వీడియోలో పేర్కొంటూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. విషయం తెలిసిన వెంటనే మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్ తదితరులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆ తరువాత అస్లామ్ భార్య స్వాతి ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు టీములు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈలోగా రాయచోటి నుంచి డాగ్ స్క్వాడ్‌ను కూడా రప్పించి అన్ని కోణాల్లో గాలింపు ముమ్మరం చేశారు. సెల్‌ఫోను స్విచాఫ్‌లో ఉండటంతో అస్లామ్ ఆచూకీ క్లిష్టతరంగా మారింది. అనంతరం ఇతర ఆధునిక సాంకేతిక విధానాల్లో శోధించారు. ఎట్టకేలకు రాత్రి 7.30 గంటల సమయంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పరిసరాల్లో అస్లామ్ ఆచూకీ కనుగొన్నారు. ఆ వెంటనే పోలీసులు అతడిని పోలీసుస్టేషనుకు తీసుకొచ్చారు. అక్కడి నుంచే ఎస్పీతో మాట్లాడించారు. అనంతరం సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి స్థానిక నాయకుల సమక్షంలో అస్లామ్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. జనసేన పీలేరు ఇన్‌చార్జ్ బెజవాడ దినేష్, మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యుడు సనావుల్లా, వైజాగ్ బాషా, వెంకటనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అస్లామ్ భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసుస్టేషన్‌లో అస్లామ్ నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి

రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు

- 11 అంకెలతో ఏపీఎఫ్ఆర్ కార్డులు జారీ
- జిల్లాలో నమోదు ప్రక్రియ ప్రారంభం

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆధార్‌కార్డు, విద్యార్థులకు అపార్ కార్డు మంజూరు చేసిన విధంగానే రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డు (యూనిక్ ఐడెంటిటీ కార్డు) జారీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపక్రమించాయి. 11 అంకెలతో ఒక రైతుకు ఒకే గుర్తింపు కార్డు నమోదు చేసి పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ ఏపీఎఫ్ఆర్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించింది. 30 మండలాల్లోని రైతు సేవా కేంద్రాలకు రైతులను పిలిపించుకుని ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. తొలుత పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులకే ఈ గుర్తింపు కార్డు జారీ చేయనుండగా, డీకేటీ రైతులకు మాత్రం ఇప్పట్లో ఈ గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు.

ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ కార్డు

దేశంలోని పౌరులందరికీ యూనిక్ రిజిస్ట్రేషన్ కార్డు (ఆధార్‌కార్డులు), విద్యార్థులకు అపార్ కార్డులు పంపిణీ చేసిన విధంగానే రైతులకూ ఒక ప్రత్యేక గుర్తింపు కార్డు పంపిణీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రైతులకు యూనిక్ గుర్తింపు కార్డులు పంపిణీ చేసేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ శాఖాధికారులు సంయుక్తంగా ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాలోని 30 మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ ఏపీఎఫ్ఆర్ ప్రక్రియ ప్రారంభించారు.

ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ ఎలాగంటే..?

ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ కోసం రైతులు పలు రికార్డులను అధికారుల వద్ద సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో రైతు ఆధార్ కార్డు, సెటిల్‌మెంట్ భూమి పట్టాదారు పాసుపుస్తకం, భూమి వన్-బీ పత్రాలు, బ్యాంకు అకౌంటు పుస్తకం, రేషన్ కార్డుతో పాటు ఆధార్‌కార్డుతో లింకు అయిన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. వీటితో పాటు రైతు పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకుని రైతు సేవా కేంద్రానికి వెళ్లాలి. అక్కడి సిబ్బంది ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. రైతుల మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. ప్రభుత్వం నుంచి రైతులకు అందించే సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమ అయ్యేందుకు బ్యాంకు పుస్తకం తీసుకెళ్లాలి.

ఏపీఎఫ్ఆర్‌తో ఉపయోగాలు

ఏపీఎఫ్ఆర్ కార్డు పొందిన రైతుల పేర్లు ఆయా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ అవుతాయి. రైతుల భూమి, పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకానికి ప్రతిసారి రైతు వెళ్లి దరఖాస్తు చేసుకునే అవసరం లేకుండా ఒక్కసారి ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ అయితే అన్ని పథకాలు రైతులకు అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా పీఎం-కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్సిడీతో అందించే ట్రాక్టర్, టిల్లర్లు, ఉపకరణాలు, పరికరాలు రైతులకు అందుతాయి. అంతే కాకుండా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకు సబ్సిడీతో అందించే వేరుశనగ, కందులు, ఉలవలు, మొక్కజొన్న విత్తనాలు సకాలంలో, సక్రమంగా పంపిణీకి ఏపీఎఫ్ఆర్ ఉపయోగపడుతాయి. వీటికి తోడు సబ్సిడీతో అందించే సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు నేరుగా అందేందుకు అవకాశం ఉంది. ఇవి ఇలా ఉండగా కరువు, వర్షాభావంతో పంటలు నష్టపోతే క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ పరిహారాలు కూడా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసేందుకు ఏపీ ఎఫ్ఆర్ ఉపయోగపడుతుంది. ఇలా ఏపీఎఫ్ఆర్ కార్డు వలన సమయం, పేపర్లు వృథా కాకుండా ఆధునిక పద్ధతిలో రైతులకు అన్ని విధాలా ఉపయోగాలు అందనున్నాయి.

సెటిల్‌మెంట్ భూములున్న రైతులే అర్హులు

జిల్లాలో ఏపీఎఫ్ఆర్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం పలు నిబంధనలను అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో సెటిల్‌మెంట్ భూములున్న రైతులకే ఏపీఎఫ్ఆర్ కార్డులు మంజూరు చేస్తారు. భూమి వన్-బీ, పాసుపుస్తకాలు, ఖతా నెంబర్ వున్న వారికి మాత్రమే తొలుత రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. జిల్లాలో సుమారు 1.80 లక్షల మంది రైతులకు ఖాతాలు ఉండగా వీరికి మాత్రమే ఏపీ ఎఫ్ఆర్ కార్డు జారీ ప్రక్రియ జరుగుతోంది. మిగిలిన డీకేటీ భూములు ఉన్న రైతులకు మాత్రం వచ్చే ఆరు నెలల్లో ప్రభుత్వం ఇచ్చే మార్గదర్శకాల మేరకు ఏపీఎఫ్ఆర్ నెంబర్ మంజూరు చేసే అవకాశం ఉంది. ఇకపోతే కౌలు రైతులకు మాత్రం ఈ సౌకర్యం అందుబాటులోకి రాదు, కేవల కౌలు రైతులకు ఇచ్చే పాత గుర్తింపు కార్డులతోనే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందనుంది.

రైతులకు మంచి అవకాశం

రైతులకు ఇది మంచి అవకాశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రూ.6 వేలు, రూ.14 వేల పీఎం కిసాన్, సుఖీభవ పథకాలు అందాలంటే రైతులు తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ కార్డులు తీసుకోవాలి. వీటితో పాటు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులు తీసుకోవచ్చు. ఈనెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా ఏపీఎఫ్ఆర్ కార్డులు పంపిణీ చేసే ప్రక్రియలో ఆరో స్థానంలో ఉంది.

- చంద్రానాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, రాయచోటి



మదనపల్లె రైతు సేవా కేంద్రంలో రైతుల వివరాలతో ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది



వివరాలు నమోదు చేస్తున్న ఆర్ఎస్‌కే సిబ్బంది

గండికోట ప్రాజెక్టులో బోటింగ్ ఎప్పుడో...

చుట్టూ కొండల మధ్య కృష్ణాజలాలతో నిండుకుండలా దర్శనమిస్తున్న గండికోట ప్రాజెక్టు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇక్కడి వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. సొరంగం ద్వారా ప్రాజెక్టులోకి నీళ్లు వచ్చే దృశ్యం పర్యాటకులను కట్టిపడేస్తుంది. ఈ ప్రాంతంలో బోటింగ్ సౌకర్యం కోసం పర్యాటకులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూపులు చూస్తున్నా గత వైసీపీ ప్రభుత్వం దీని గురించి అసలు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అయినా స్పందిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

- పర్యాటకుల ఎదురుచూపులు
- పట్టించుకోని గత వైసీపీ ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వంలోనైనా అమలయ్యేనా..



రెండుకొండల మధ్య కృష్ణాజలాలతో కళకళలాడుతున్న గండికోట జలాశయం

కొండాపురం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు గండికోట ప్రాజెక్టు గుండెకాయలాంటిది. 26.85 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు కరువు బారిన పడకుండా జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటోంది. జీఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా గండికోటకు కృష్ణాజలాలు వస్తాయి. కృష్ణాజలాలు గండికోట ప్రాజె క్టులోకి చేరేందుకు కొండలు అడ్డం ఉండటంతో సొరంగాన్ని నిర్మించారు. మైలవరం మండలం లింగాపురం నుంచి గండికోటప్రాజెక్టు వరకు 5.5 కిలోమీటర్లు సొరంగాన్ని నిర్మించారు. ఈ సొరంగ మార్గం ద్వారా కృష్ణాజలాలు గండికోట ప్రాజెక్టులోకి నీళ్లు వచ్చే దృశ్యం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

బోటింగ్ ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి

గండికోట ప్రాజెక్టు పర్యాటకంగా అభివృద్ధి చెందాలంటే బోటింగ్ ఏర్పాటు తప్పనిసరి. ఇప్పటికే మైలవరం జలాశయంలో బోటింగ్ ఏర్పాటు చేసినా, దానికంటే పెద్దదైన గండికోట ప్రాజెక్టులో ఇంత వరకు బోటింగ్ కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ప్రాజె క్టు కింద 22 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ముంపునకు గురైన ఈ ప్రాంతంలో బ్యాక్‌వాటర్‌తో కృష్ణా జలాలు కనువిందు చేస్తాయి. ఈ ప్రాంతంలో బోటింగ్‌ను ఏర్పాటు చేస్తే గండికోట వెనుక జలాలను ఆస్వాదించవచ్చు. రెండు కొండల మధ్య ఉన్న ప్రాజెక్టునుంచి గండి కోట సొంరంగతో పాటు చుట్టూ ఉన్న అందాలను బోటింగ్ ద్వారా వీక్షించవచ్చు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చెందేనా...

గండికోట ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గండికోట ప్రాజెక్టు ప్రాంతంలో వెనుకజలాల్లో బోటింగ్ సౌకర్యం, రిసార్ట్‌లు, వ్యూపాయింట్లు వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే గండికోట ప్రాజెక్టు పర్యాటకంగా అభివృద్ధి చెందేం దుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

బ్రహ్మోత్సవాల నాటికి ఆలయ జీర్ణోద్ధరణ పనులు పూర్తి : జేఈవో



బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

రాజంపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మోత్సవాల నాటికి ఆలయ జీర్ణోద్ధరణ పనులన్నీ పూర్తి చేస్తామని, టీటీడీ అధికారులు, కడప జిల్లా అధికార యంత్రాంగం తో కలిసి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపా రు. మంగళవారం ఆయన ఒంటిమిట్ట ఆలయంలో జరుగుతున్న జీర్ణోద్ధరణ పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు.
ఈసందర్భంగా అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లా డుతూ గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుంచి 9వ తేదీ వరకు బాలాలయం నిర్వహించామన్నారు. భారత పురావస్తుశాఖ ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. కడప జిల్లా అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుని స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఏప్రిల్‌లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, సదాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు : యూటీఎఫ్

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది నెలలు అవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యూటీఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు ఆరోపించారు. మంగళవారం కడప నగరం యూటీఎఫ్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను ఆరు మాసాల లోపు చెల్లిస్తామన్నారన్నారు. తక్షణం ఉపాధ్యా య సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులను సమీకరించి ఉద్యమాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీవీ రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి.కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫేజ్-1 ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా



ఉత్తమ పర్సంటైల్ సాధించిన నారాయణ కళాశాల విద్యార్థులు

కడప(వినాయకనగర్), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కడప నారాయణ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫేజ్-1 ఫలితాలలో సత్తా చాటారు. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి మంచి పర్సంటైల్ సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఎస్.అబ్దుల్ హసీమ్-99.91, బి.వెంకటరామ్‌శరణ్-99.87, బి.జగన్ శ్మరణ్-99.84, ధనుష్-99.77, సి.ఆదిత్యవర్ధన్-99.62, పి.సుధీర్‌కుమార్-99.61, ఎన్.సి.ధీరజ్‌కుమార్-99.47, ఎం.శ్రీలేఖ-99.29, సి.నితిన్‌రెడ్డి-98.90, ఉమర్-98.83, హసాన్-98.57, అజాన్-98.33, రోహిత్‌రెడ్డి-98.22, పర్సెంటైల్ సాధించారన్నారు. విద్యార్థులు తమ పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఈ ఘన విజయం సాధించి నట్లు తెలిపారు. ఈసందర్భగా విద్యార్థులు మాట్లాడుతూ నారాయణ అకడమిక్ ప్రోగ్రామ్ మరియు అధ్యాపకుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధిం చగలిగామన్నారు. నారాయణ యాజమన్యానికి, అధ్యాపక బృందానికి మరియు డీజీఎం రామమోహన్‌రెడ్డి, కోర్ డీన్ చంద్రకిషోర్‌రెడ్డి, డీన్ బాలవెంకటరెడ్డి, ప్రిన్సి పాల్స్ మురళీ మోహన్, వెంకటస్వామి, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సౌజన్య, సుమన్, ఏజీఎం చెన్నకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కేశవరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దాల్మియా పరిశ్రమతో నష్టాలపై విచారణ



దుమ్ము, ధూళితో ఎండిన మిరప పంటను పరిశీలిస్తున్న విచారణ కమిటీ సభ్యులు

మైలవరం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): దాల్మియా పరిశ్రమలో చేపట్టే పేలుళ్ల కారణంగా ఇళ్లు, పంట పొలాలు నష్టపోవడంతో పాటు పరిశ్రమ నుంచి వెలువడే పొగతో అనారోగ్యం పాలవుతున్నట్లు మల్లికార్జున అనే వ్యక్తి లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. ఇందుకు లోకాయుక్త స్పందించి బాధితుల సమస్యలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని దుగ్గనపల్లె, నవాబుపేట, చిన్నకొమెర్ల గ్రామాల రైతులతో ఉన్నతస్థాయి కమిటీ సభ్యులైన జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, వ్యవసాయశాఖ అధికారులు నాయక్, అనిత, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, జలవనరుల, గనుల శాఖలకు సంబంధించిన అధికారుల బృందం రైతులతో విచారణ చేపట్టింది. మొదట చిన్నకొమెర్ల రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించి సమస్యలు విన్న అనంతరం దుమ్ము, ధూళితో నిండిన పంట పొలాలను పరిశీలించారు. దాల్మియా పరిశ్రమ వలన పంట పొలాల్లో మిరప, పత్తి, శనగ తదితర పంటలపై దుమ్ము, ధూళి పడటంతో కాపు సరిగా రాక లక్షల రూపాయలు నష్టపోతున్నామని వారికి వివరించారు. నష్టపోయిన వారందరికి నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే వర్షాలు ఎక్కువగాపడే సమయంలో వంక ద్వారా వచ్చే నీరు పంట పొలాలపైకి పడి పంటలు దెబ్బతిని నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బ్లాస్టింగ్ వలన గృహాలు నెర్రలు చీలుతున్నాయని తెలిపారు. నవాబుపేట నుంచి చిన్నకొమెర్లకు వచ్చే మార్గంలో దాల్మియా రైలు గేటు వేస్తే గంటల తరబడి తీయరని, చుట్టుపక్కల గ్రామాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, పలు శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం...



చెక్కును అందిస్తున్న అదనపు ఎస్పీ ప్రకాశ్‌బాబు

కడప క్రైం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాశ్‌బాబు పేర్కొన్నారు. రాజుపాలెం పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ ఎ.వెంకటసుబ్బయ్య కుటుంబానికి పోలీసు వితరణ నిధి నుంచి రూ.2.5 లక్షలు ఆర్థిక సాయం అందించారు. ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ సతీమణి ఎ.రాజేశ్వరికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ దివంగత హెడ్‌కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీ సు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్ పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులు అరెస్టు

- బంగారు ఆభరణాలు, రెండు బైకులు స్వాధీనం



పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న బైకులను చూపుతున్న ఎస్ఐ చంద్రశేఖర్

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మహిళల మెడలో గొలుసులు అపహరణ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారుతో పాటు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం బ్రహ్మంగారిమఠం పోలీసుస్టేషన్‌లో పాత్రికేయులతో ఎస్ఐ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీ మండల కేంద్రంలో ఉన్న మండ్ల నాగమ్మ అనే మహిళ మెడలో నుంచి తాళి బొట్టు సరుడు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని రేకలకుంట్ల రాణిబావి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనం ఆపకుండా వెళ్లడంతో అనుమానం వచ్చి ఇద్దరిని అదుపులోకి తీసుకుని సుమారు ఎనిమిదిన్నర తులం బంగారం, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం వాజ్‌పేయినగర్ గ్రామానికి చెందిన మల్లె భరత్, సీకే దిన్నె మండలానికి చెందిన రాజా అనే వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఏఎస్సై గురప్ప, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

75 చౌకబియ్యం బస్తాలు పట్టివేత



పట్టుబడ్డ చౌక బియ్యం బస్తాలను చూపుతున్న సీఐ

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోపవరం గ్రామ సమీపంలో కేసీ ప్రధాన కాల్వకట్ట వద్ద గల రేకుల ఇంటిలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 75 చౌక బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పురుషోత్తంరాజు తెలిపారు. పక్కాగా అందిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం దాడి చేసి చౌకబియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని ఆర్ఐ కౌశిక్, వీఆర్వోవెంకటసుబ్బయ్య ద్వారా గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు.

గొలుసు లాక్కెళ్లిన యువకుడు అరెస్టు

కడప క్రైం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : కడప నగరం దేవుని కడపలో ఈనెల 4న మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన యువకుడిని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు సీఐ ఓబులేసు తెలిపారు. మహారాష్ట్ర నుంచి ఆకాశ్ భాస్కర్ కడపకు వచ్చి రథసప్తమి సందర్భంగా దేవుని కడప వద్ద ఒంటరిగా ఉన్న మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కుని పారిపోయాడు. ఎస్ఐలు రవికుమార్, రాజరాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకాశ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి మూడు తులాలు బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మాతంగి రాజశ్యామలాదేవికి ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమాల్లో పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామి

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపవరం గ్రామంలో కొలువైన రాజశ్యామలాదేవి వార్షికోత్సవంలో భాగంగా 14వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామి మాట్లాడుతూ దశ మహా విద్యల్లో అమ్మవారు శ్యామలాదేవి ఎంతో సాత్వికరూపంతో కరుణాకటాక్షాలతో అందరినీ దీవిస్తుందన్నారు.

మైలవరం జలాశయంలో ఎన్‌డీఆర్ఎఫ్ విన్యాసాలు



మైలవరం జలాశయం వద్ద ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

మైలవరం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మైలవరం జలాశయంలో జిల్లా కలెక్టర్, 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో మోకా ఎక్సర్‌సైజ్ విన్యాసాలను మంగళవారం చేశారు. విపత్తు సంబంధించి ఎలా కాపాడుకోవాలి, ఎలా రక్షించాలి, ఈత వచ్చినవారు ఎలా కాపాడాలి, ఈతరానివారి పరిస్థితి ఏమిటి తదితర వాటిపై విన్యాసాలు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ సీఐ గోపాలకృష్ణ, జలాశయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రస్తుత ధరలకు అనుగుణంగా నష్టపరిహారం ఇవ్వాలి

- జేసీ వద్ద మొరపెట్టుకున్న భూ నిర్వాసితులు



జాయింట్ కలెక్టర్‌కు తమ గోడు వినిపిస్తున్న బాధితులు

ప్రొద్దుటూరు రూరల్/ రాజుపాళెం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ మీదుగా మార్కింగ్ వేసిన నేషనల్ హైవే 440 రహదారి స్థలాలకు ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా నష్టపరిహారం ప్రకటించి.. స్థలానికి బదులుగా స్థలం ఇవ్వాలని భూ నిర్వాసితులు కోరారు. మంగళవారం కొత్తపల్లె పంచాయతీ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అతిథిసింగ్ భూ నిర్వాసితులతో సమావేశమై ఏవైనా అభ్యంతరాలు తెలపవచ్చని తెలుపవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును విన్నవించుకున్నారు. ఏళ్ల తరబడి కాపాడుకుంటూ వస్తున్న తమ భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధర మార్కెట్ వాల్యూ మధ్య వ్యత్యాసం భూమికి ఆకాశానికి ఉన్నంత ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములకన్నా ఇండ్ల నిర్మాణానికి వేసిన వెంచర్లు, ప్లాట్లతో అభివృద్ధి చెందిన ప్రాంతమని, సెంటు భూమి కొన్ని ప్రాంతాల్లో సుమారు రూ.20 లక్షలకుపైగా మార్కెట్ విలువ ఉందని వివరించారు. కోట్ల రూపాయల భూమిని కోల్పోయి తమపై ఆధారపడిన కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టలేమని వాపోయారు. భూ నిర్వాసితుల ఆవేదన, డిమాండ్లను జాయింట్ కలెక్టర్ రికార్డు చేశామని, అందుకు తగిన నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ప్రొద్దుటూరు తహసీల్దారు గంగయ్య, డిప్యూటీ తహసీల్దారు సాయినాథరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగమార్కెట్ ధర కల్పించండి

రిజిస్ట్రేషన్ విలువతో కాకుండా బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని కొరపాడు గ్రామ రైతులు జాయింట్ కలెక్టరు అతిదిసింగ్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం సాయంత్రం కొరపాడు గ్రామ సచివాలయ ఆవరణలో జాతీయ రహదారి 440కి భూమి కోల్పోతున్న రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు రైతులతో మాట్లాడుతూ గత మూడేళ్లగా భూమి క్రయ విక్రయ ఆధారంగా నష్టపరిహారం అందిస్తామన్నారు, జాతీయ రహదారికి భూములు కోల్పోతున్నే రైతన్నలకు ప్రస్తుతం ఎకరాకు 10.60లక్షలు కాకుండా మరో ఐదు లక్షలు అదనంగా నష్టపరిహారం ఇస్తామని అన్నారు. రోడ్డు పక్కనే పోతున్న భూములకు కొరపాడు రెవెన్యూ గ్రామానికి సంబంధించి వివరాలతో అవార్డు ప్రకటిస్తామన్నారు. ఆ తరువాత మరో కొంత నష్టపరిహారం కోసం కలెక్టరుకు వినతిపత్రం అందించవచ్చని రైతులకు సూచించారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తా మన్నారు. రైతులు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణానికి తమ గ్రామం దగ్గరలోఉందని ఇక్కడ బహిరంగమార్కెట్ ఎకరాకు 35 నుంచి 40 లక్షల వరకు ధర పలుకుతుందని రైతులు జేసీకి వివరించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
తిరుపతి, ప్రముఖ ఆఫీస్ నందు మార్కెటింగ్ మేనేజర్స్ పురుషులు కావలెను. హిందీ మాట్లాడేవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఎయిర్ బైపాస్ రోడ్డు, ఈజీ బై బట్టల షోరూమ్ ఎదురుగా. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 90639 11909, 97031 44489
AJT - 200751

WANTED
తిరుపతి రైల్వే స్టేషన్ ఎదురుగా గల ప్రముఖ లాడ్జి నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. వయస్సు 30-45, సెల్ : 98485 86831
AJT - 5007

WANTED
Wanted Field staff for Marketing Age 25+ 40 below Male only. Any Degree compalsary Salary + insertives 15K తిరుపతి లోకల్‌గా నివసించు వారు మాత్రమే కావలెను. SANJEEVANI PRODUCTS. Tirupati : 8978221483
AJT - 5006

CHANGE OF NAME
I, Venkatesulu N. (No.16113370W, Rank-HAV) Indian, Hindu aged about 39 years residing at D.No.18-1-322B, Bhavani Nagar, Tirupati Urban, Tirupati District, Andhra Pradesh - 517501 do hereby changed my Mother Name N.MUNAMMA in army service records my as NANDIBOINA MUNEMMA. I hereby confirm and declare that my MOTHER NAME is as NANDIBOINA MUNEMMA.
AJT - 11131

CHANGE OF NAME
I, Shaik Maboob Saheb S/o Late Shaik Husen Saheb (Old Name) R/o. D.No: 7-60, Chinna Masjid, Cross Road, Kalikiri, Annamayya Dist., A.P., India. I have changed my Name as SHAIK MAHABOOB SAHEB (New Name).
AJT - 5014

CHANGE OF NAME
I, KRISHNAN KUMARI (Old Name), R/of. DNo-15-116-A-2-3-4, Kammagadda Street Extension, Madanapalle -517325, Annamayya Dt, AP. I Have changed my name to KRISHNA KUMARI (New Name).
AJT - 5011

CHANGE OF NAME
I, Shaik Jamila Bee W/o Shaik Mahaboob Saheb (Old Name) R/o. D.No: 7-60, Chinna Masjid, Cross Road, Kalikiri, Annamayya Dist., A.P., India. I have changed my Name as SHAIK JAMEELA BEE (New Name).
AJT - 5013

CHANGE OF NAME
I, CHINAMENA FARZANA W/O CHEENAMEENA ANWAR BASHA (old name) R/o. D.No 2-282,A3 P AND T Colony, Madanapalle, Annamayya,DIST, A.P., India, have changed my name as KALLURI FARZANA (New Name)
AJT - 5010

CHANGE OF NAME
I, KRISHNAPPANAIDU RAGHUPATHI KRISHNAN (Old Name), R/of. DNo-15-116-A-2-3-4, Kammagadda Street Extension, Madanapalle -517325, Annamayya Dt, AP. I Have changed my name to RAGHUPATHI KRISHNA (New Name)
AJT - 5012

CHANGE OF NAME
I, CHINAMENA ANWAR BASHA S/o CHEENAMEENA HARUN RASHEED (old name) R/o. D.No.2-282,A3 P AND T Colony, Madanapalle, Annamayya.DIST, A.P., India, have changed my name as CHEENAMEENA ANWAR BASHA (New Name)
AJT - 5009

WANTED
Wanted Teachers for Primary, Higher classes all subjects. Dance, Karate Masters also. salary 10k - 15k, Mangalam, Tirupati. Cont 93980 81895
AJT - 200596

PLOT FOR SALE
Excellent East Face 36x52, TUDA aprooved. Near Airport, Papanaidupet Road, Cont. : 90102 51116, Good Returns.
AJT - 200595

TOLET
తిరుపతి, రాయల్ నగర్ Stanford School దగ్గర లీలావతి రెసిడెన్సి 5th floor 3BHK కొత్త భవనం అద్దెకు ఇవ్వబడును. Car పార్కింగ్ సదుపాయం కలదు. సంప్ర.94401 25454
AJT - 200597

కావలెను
అంజనా ఫర్నిచర్స్, నేతాజి రోడ్, తిరుపతి నందు పనిచేయుటకు సేల్స్ మెన్/లేడీస్, కంప్యూటర్ ఆపరేటర్ (Tally) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్ : 9246401922,
AJT - 167919

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ పేమెంట్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 226814

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దాని వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పుష్కరిణి దుస్థితి అంతేనా..?!

- మరమ్మతులపై టీటీడీ మీనమేసాలు
- ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలలో రాగి పాత్రలోనే చక్రస్నానం
- పుష్కరిణి స్నానం కోసం భక్తుల ఎదురుచూపులు



రాగిపాత్రలోనే చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు



తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం



కంపచెట్లతో నిండిన పుష్కరిణి

గుర్రంకొండ, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సత్య ప్రమాణాలకు నిలయం తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం. ఈ ఆలయంలో స్వామి వారు మజ్జిగ కుండలో ఉద్భవించారు. దీంతో గ్రామానికి తరిగొండ అనే నామం వచ్చింది. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి పరమభక్తురాలైన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ స్వస్థలం తరిగొండ. ఇంతటి ప్రముఖ్యత ఉన్న తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) 2008వ సంవత్సరంలో దత్తత తీసుకొంది. అప్పటి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలను పది రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వస్తోంది. ఏళ్లు గడిచిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున స్వామి వారికి నిర్వహించే చక్రస్నానం మాత్రం రాగి అండాలోనే నిర్వహిస్తుంది. ఆలయాన్ని సందర్శించిన టీటీడీ చైర్మన్‌లు, అధికారులు పుష్కరణి బాగుచేస్తామని చెప్పిన పట్టించుకొన్న దాఖలాలు లేవు.

సత్యప్రమాణాలకు నిలయం..ఆలయం

గుర్రంకొండ మండలం తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం అనగానే సత్యప్రమాణాలకు ప్రసిద్ధి. ఈ ఆలయంలో దుర్వాస మహాముని తన తపోబలంచేత బలిపీఠాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆలయంలో తప్పుడు ప్రమాణం చేయాలంటేనే జనం భయపడిపోతారు. ఇంతటి ప్రాముఖ్యత గల నరసింహస్వామి ఆలయాన్ని టీటీడీ దత్తత తీసుకొంది. ఈ క్రమంలో ప్రతి ఏటా ఫిబ్రవరి చివరిన లేదా మార్చి మొదటి వారంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తోంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు రాత్రి ఓ వాహనంలో స్వామి వారు గ్రామంలో ఊరేగుతారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు వస్తారు. ఈ క్రమంలో స్వామి వారికి చివరి రోజున నిర్వహించే చక్రస్నానం మాత్రం రాగి గుండంలో నిర్వహిస్తుండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు.

ముళ్ల కంపలతో నిండిన పుష్కరిణి...

తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఎదురుగా పురాతన పుష్కరిణి ఉంది. ఈ పుష్కరిణిలో పూర్వం స్వామి వారికి చక్రస్నానం చేయించేవారని గ్రామ పెద్దలు, పూజారులు తెలుపుతున్నారు. కాలక్రమేణ పుష్కరిణిని పట్టించుకోకపోవడంతో కంపచెట్లుతో నిండిపోయింది. టీటీడీ దత్తత తీసుకోవడంతో పుష్కరిణి రూపురేకలు మారుతాయనుకొంటే పట్టించుకొనే వారు లేకపోవడం బాధాకరమని భక్తులు వాపోతున్నారు. ఆలయానికి పలుమార్లు టీటీడీ చైర్మన్‌లు, అధికారులు వచ్చిన సమయంలో భక్తులు పుష్కరిణిని మరమ్మతులు చేయించాలని విన్నవించుకొన్నారు. దీంతో పుష్కరిణి మరమ్మతులకు కావాల్సిన ఏర్పాటు చేయాలని చెప్పిన చైర్మన్, అధికారులు మాటలు నీటి మూటలుగానే మారాయి. దీంతో స్వామి వారి చక్రస్నానం గుండంలోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. టీటీడీ అధికారులు ఈ ఏడాదైన చక్రస్నానాన్ని పుష్కరిణిలో జరిగేలా చర్యలు చేపట్టాలని భక్తులు, గ్రామస్థులు కోరుతున్నారు.

మరమ్మతుల కోసం నివేదిక పంపాం

తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న పుష్కరిణిని బాగుచేయించాలని భక్తులు, ప్రజల నిత్యం కోరుతున్నారు. ఇందు కోసం టీటీడీ ఉన్నతాధికారులకు నివేదికను పంపాం. టీటీడీ ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే పనులను ప్రారంభించి పుష్కరిణిని భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తాం.

-కృష్ణమూర్తి,
ఆలయఇన్‌స్పెక్టర్, తరిగొండ

తెట్టు పాలేటి గంగమ్మ ఆలయానికి వితరణ

కురబలకోట, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని తెట్టు పంచాయతీలో వెలసిన పాలేటి గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.1,00,116 లు వితరణ చేశారు. మండలంలోని చింతమాకుపల్లెకు చెందిన ఎస్.శివారెడ్డి కుమారుడు ఎస్.ప్రదీప్ కుమార్‌రెడ్డిలు భోజనశాల గది నిర్మాణానికి రూ.1,00,116 ఆలయకమిటీ చైర్మన్ అంజప్పకు అందజేశారు. అలాగే అలయ అభివృద్ధికి తమ వంతు సహాయసహకారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, దాము తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

మదనపల్లె అర్బన్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మదనపల్లె వన్ డిపోలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ డిపో మేనేజరు మూరే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ప్రయాణికులు డిపో పరిధిలో సర్వీసుల వలన సమస్యలు ఉన్న ఏదైనా ఆర్టీసీ ఆదాయం పెంచడానికి సలహాలు సూచనలు ఇవ్వాలని డీఎం కోరారు. మరెన్నీ వివరాలకు ఈ ఫోన్ నెంబరు 9959225676కు సంప్రదించాలని తెలిపారు.

వాల్మీకిపురం దర్గాలో చాదర్ సమర్పణ

వాల్మీకిపురం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం పట్టణంలోని హసన్‌ఖాన్ వీధిలో వెలసిన హజ్రత్ ఖ్వాజావీర్ మస్తాన్‌వలి దర్గాలో ఉరుసు మహోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం హజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్ బాషా చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా దర్గా కమిటీ ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మదనపల్లె కొత్తఇండ్లు సర్పంచ్ ఇర్ఫాన్, టెలీకామ్ జిల్లా సభ్యులు కరీముల్లా, దర్గా కమిటీ అధ్యక్షుడు సందానిబాషా, సభ్యులు గౌస్ బాషా, మతపెద్దలు సయ్యద్‌బాషా, కలందర్, యూసుఫ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

పెద్దతిప్పసముద్రం ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): పీటీఎంలోని చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం తిరుపతికి చెందిన శ్రీరమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు. 140 మంది పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ శశిదర్ తెలిపారు. జానపద వృత్తి కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షుడు పులిమామిడి యాదగిరి, అధ్వర్యంలో చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎం. యల్లారెడ్డి, పీటీఎం మండలం జానపద వృత్తి కళాకారుల సంఘం అధ్యక్షుడుఎం. రమణ, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యాంల అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేస్తూ ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషిచేయాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని కుక్కరాజుపల్లె సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రికార్డులు, అందిస్తున్న సేవలు, అర్జీల పరిష్కారం, శాఖల వారీగా సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు.

అశ్వవాహనంపై అనంతమూర్తి కటాక్షం

- ముగిసిన వెంకన్న వాహన సేవలు
- నేడు శ్రీవారికి వసంతోత్సవం, చక్రస్నానం



పల్లకీ ఉత్సవంలో వెంకటరమణ స్వామి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 11(ఆంధ్ర జ్యోతి): మండలంలోని కోసువారి పల్లెలో కొలువైన ప్రసన్న వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అశ్వవాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేత వెంకటరమణస్వామి ఆశీనులై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. టీటీడీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవదేవుడికి మంగళవారం ఉదయం నిత్య కైంకర్యాలు పూర్తిచేసి అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం అలంకార భూషితుడైన దేవదేవుడు వాహనాల్లో చివరిదైన అశ్వ వాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హరతులు సమర్పిస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. భజన బృందాల చెక్కభజనలు, కోలాటలు, అన్నమయ్య సంకీర్తనలు, భక్తుల గోవిందనామస్మరణలు నడుమ స్వామి వారి వాహన సేవ వేడుకగా సాగింది. బ్రహ్మోత్సవాల్లో నేడు ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం ధ్వజాఅవరోహణం నిర్వహించనున్నారు. వాహన సేవల్లో ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఉపప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టర్, అర్చకులు రమేష్ స్వామి, సిబ్బంది నగేష్, నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు



చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

ములకలచెరువు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): బీసీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం బీసీలకు 2024-25వ ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.897 కోట్లు కేటాయించడం, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి అధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని ఆరు మండలాల నాయకులు డేరంగుల నారాయణ, మొటుకు శివ, తిమ్మరాయుడు, ఎండీ మస్తాన్, మూగి రవిచంద్ర, ఎల్ఐసీ భాస్కర్‌రెడ్డి, భజంత్రి రామాంజులు, కట్టా హరినాథ్, గోపాల్‌రాజు, పాల రాము, సుబ్బినాయుడు, అయూబ్, మోహన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎర్రంరెడ్డి, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న జయచంద్రారెడ్డి

ములకలచెరువు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ములకలచెరువులో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని సోంపల్లె పంచాయతీకి చెందిన రఘునాథ్, సతీష్‌లు అనారోగ్యంకు గురై ఆస్పత్రుల్లో చికిత్సలు పొందారు. దీంతో వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.1.92 లక్షలు ఆర్థిక సహాయం విడుదల చేయడంతో చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు, జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, కురబలకోట మండల అధ్యక్షుడు వైజీ సురేంద్ర యాదవ్, జనార్దన్‌రెడ్డి, ఫజులు, ఎర్రంరెడ్డి, సుబ్బినాయుడు పాల్గొన్నారు.

అమెరికా దుశ్చర్యలపై ఎస్ఎఫ్ఐ నిరసన

మదనపల్లె అర్బన్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి)::అమెరికా నుంచి భారతీయులను వందలాది మందిని బహిస్కరించి వారి యుద్ధవిమానాల్లో తీసుకురావడాన్ని ఖండిస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మదనపల్లెలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ అమెరికాలో వలసదారులుగా ఉన్న భారతీయుల కాళ్లకు, చేతులకు సంకేళ్లు వేసి యుద్ధ ఖైదీలా పంపడం తగదన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు. వెంటనే అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపి ఈ దుశ్చర్యలను ఆపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఫ్రిద్, జయబాబు, సమీర్, నాని, విష్ణు, గణేష్, నరసింహులు, సోని, బాల, సాయి, రితీస్, సందీప్, కేశవ, చరణ్, సాయి, నంద, రవి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నలవీర గంగాభవానీ జాతరకు సర్వం సిద్ధం



విద్యుత్ కాంతులతో నలవీరగంగాభవానీ ఆలయం



అమ్మవారు

మదనపల్లె అర్బన్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి):కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధికెక్కిన మదనపల్లె మండలం, చిన్నతిప్పసముద్రం(సీటీఎం)లో వెలసిన నలవీరగంగాభవానీ జాతరకు ఆలయకమిటీ సభ్యులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర జరుగనుంది. ప్రతి ఏటా మాఘ పౌర్ణమి మరుసటి రోజు నుంచి జాతర నిర్వహిస్తారు. సీటీఎం, సీటీఎం క్రాస్, కొత్తవారిపల్లె, దుబ్బిగానిపల్లె, పోతబోలు గ్రామాల్లోని 120 పల్లెల్లో ఘనంగా జాతరను నిర్వహిస్తారు. జాతరకు గ్రామాల్లోని ప్రజలు, భక్తులే కాకుండా పొరుగు రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణా, తమిళనాడు నుంచే కాకుండా పొరుగు జిల్లాలైన తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కదిరి జిల్లాలల నుంచే అధిక సంఖ్యలో భక్తులు జాతరలో పాల్గొంటారు. ఆలయాన్ని గత ఏడాదే రూ. కోటికిపైగా ఖర్చు చేసి సుందరీకరణ పనులు చేశారు. జాతరలో చాందినీబండ్లు ప్రత్యేక అలంకరణగా నిలుస్తాయి. దాదాపు 300 ఏళ్ల కిందట సీటీఎం పరిసరప్రాంతాల్లో వరదలు వచ్చి గ్రామాలకు ముంపు ఏర్పడింది. గ్రామ ప్రజలు ఊరు పొలిమేరలోని అమ్మవారిని కాపాడాలని మొక్కుకున్నారు. గంగమ్మ గ్రామంలోకి వరద ముప్పు రాకుండా అడ్డుకుందని గ్రామస్థుల నమ్మకం. దీంతో అప్పటి నుంచి ప్రతి ఏటా అమ్మవారి జాతరను నిర్వహించడం అనవాయితీగా వస్తోంది.

సీటీఎం గంగమ్మకు ఆలయకమిటీ సభ్యుల పూజలు

సీటీఎంలో వెలసిన నలవీరగంగాభవానీ జాతర ప్రారంభం సందర్భంగా మంగళవారం ఆలయకమిటీ సభ్యులు సీటీఎం సర్పంచ్ సగినాల ఆనంద పార్థసారధి, వెలుగుచంద్ర, పారపట్ల సురేంద్రరెడ్డి, ప్రతాప్‌లు గంగమ్మకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తాదులకు ఆలయంలో తాగునీరు సౌకర్యం, బారీకేడ్లు ఏర్పాటు చేసి ప్రత్యేక, సర్వదర్శనాలకు క్యూలైన్స్ ఏర్పాటు చేశామన్నారు.

అన్వేషణ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, అంగళ్ళు జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన అన్వేషణ పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సి.యువరాజ్ పేర్కొ న్నారు. సీఎస్‌టీ తృతీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు చందు, బాలాజీలు రెస్యూమ్ ర్యాంకర్ ప్రాజెక్టు, ద్వితీయ సంవత్సరానికి చెందిన గోకుల్, చైతన్యలు అడ్వాన్స్‌డ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టంకు సంబంధించి అన్వేషణ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనకు ప్రశంసా పత్రాలను అందజేశారు. పతిభ కనబరచిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ, ప్రిన్సిపాల్ సి.యువరాజ్, విబాగాధిపతి కుసుమ తదితరులు అభినందించారు.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు

పెద్దమండ్యం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): పెద్దమండ్యం మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో నులిపురుగుల మందులను పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్లు ఇమ్మానుయోల్, హరివర్మ వెల్లడించారు. పెద్దమండ్యం ప్రాథమిక పాఠశాల సమీపంలోని అంగ్‌వాడీ కేంద్రంలో చిన్నార్లులకు అల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. పాఠశాలల్లో అందుబాటులో లేని పిల్లలకు వైద్య సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు. పీహెచ్‌సీ సీహెచ్‌వో క్రిష్ణయ్య పాల్గొన్నారు.

చలపతి నాయుడు మృతి టీడీపీకి తీరని లోటు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు మృతి టీడీపీకి తీరని లోటని తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లె జయచంద్రారెడ్డి, నియోజకరవర్గ పరిశీలకుడు సీడ్ మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. తంబళ్లపల్లె మాజీ ఎంపీటీసీ సభ్యుడు చలపతి నాయుడు మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారు పులసరంవారిపల్లెకు వెళ్లి చలపతి నాయుడు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పేద్దేరు ప్రాజెక్టు చైర్మెన్ కొటాల శివకుమార్, పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి సోముశేఖర్, క్లస్టర్ ఇంచార్జి బేరిశీన, ఆదిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, గుండ్లపల్లె మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయుడు, జయపాల్‌నాయుడు, ఘూలపల్లె శేఖర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

రామసముద్రం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండలంలో కర్ణాటక మద్యం అక్రమంగా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ముళబాగల్ తాలూక గూకుంట గ్రామానికి చెందిన బాలరాజు కర్ణాటక మద్యం అక్రమంగా తీసుకువచ్చి ఆంధ్ర సరిహద్దుల్లోని కురిజల గ్రామంలో అమ్ముతుండగా అతనిని అదుపులోకి తీసుకుని అతని నుంచి 48టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. బాలరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భూసమస్యలను తక్షణం పరిష్కరించాలి : ఎమ్మెల్యే



సమావేశంలో అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

రామసముద్రం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): భూ సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తహసీల్దార్ నిర్మలాదేవికి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల స్థాయి ప్రభుత్వ అధికారుల రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే పలు శాఖలకు సంబంధించిన అధికారుల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పలు పంచాయతీలలో తాగునీటి సమస్యలున్నాయని పలువురు నేతలు తెలుపగా ఎమ్మెల్యే స్పందిస్తూ రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని 15వ ఫైనాన్స్ నిధులు తాగునీటి కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భానుప్రసాద్‌కు సూచించారు. మాలేనత్తం పంచాయతీ లోని మెండివానితోపు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. అనంతరం మాలేనత్తం పంచాయతీ చింపరపల్లెలో గత నెలలో ముగ్గురు మహిళల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఒక్కొక్కరికి రూ.5లక్షలు చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు అందించారు. చెంబకూరులో షాదీమహల్ నిర్వహణకు కొత్తగా వేసిన తాగునీటి బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, మాజీ సర్పంచ్ తిప్పన్న, మాజీ జడ్పీటీసీలు మునివెంకటస్వామి, శివశంకర్, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజి, మాలమహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప, సమతసైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజ్, నాయకులు రూపేష్, ఇలియాజ్‌బాషా, రామమూర్తి, వెంకటేష్, వికాస్‌స్వామి, జావీద్, పెయింటర్ బాబా, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత ఉపాధ్యక్షుడి షాపు ధ్వంసం



గిఫ్ట్‌సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ కొండయ్యానాయుడు

మదనపల్లె అర్బన్; ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి):స్థానిక నీరుగట్టువారిపల్లెలోని రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి గిఫ్ట్ షాపును సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి షాపు ముందర రేకులను కూల్చేశారు. ఉదయాన్నే గమనించిన సుదర్శన్‌రెడ్డి మదనపల్లె టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే స్థానికంగా ఉన్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు జరిగిన దుర్ఘటనను ఆరా తీశారు. అనంతరం మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడు, టూటౌన్ సీఐ రామచంద్ర, ఎస్ఐలు అక్కడికి చేరుకుని సంఘన ఎలా జరిగిందనే వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ క్లూస్ టీం తో వేలిముద్రలు, తదితరాలను సేకరించామని, సీసీ పుటేజ్‌ల ద్వారా ఈ దుర్ఘటనకు ఎవ్వరు పాల్పడారో తేల్చి అనంతరం వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు మీడియా మాట్లాడుతూ సోమవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ అనుచరులు మాపై దాడి చేయడానికి ప్రయత్నించారని, ఇదే ప్రయత్నంలో వారు మా తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి షాపుపై పడి పగలకొట్టారని ఆరోపించారు. అలాగే ఎన్టీఆర్ సర్కిల్‌లోని మంత్రి నారాలోకేశ్ కటౌట్‌ను ధ్వంసం చేశారన్నారు. చిల్లర రాజకీయాలు చేయెద్దని, డైరెక్టు ఫేస్ చెప్పండి వస్తామని సవాలు విసిరారు. దీనిని పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళతామన్నారు. మదనపల్లెలో ఎమ్మెల్యే , తెలుగు యువత అధ్యక్షుడి మధ్య విభేదాలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.

భూమి అప్పగించినా.. అడ్డుకుంటున్న కబ్జాదారులు

- న్యాయం చేయాలంటూ బాధితురాలి తనయ వేడుకోలు



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధితురాలు లలిత

మదనపల్లె అర్బన్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రామసముద్రం మండలం నారిగానిపల్లె పంచాయతీ ఎర్రనేలపల్లెకు చెందిన వెంకటరమణరాజు భార్య లక్ష్మమ్మ(66)కు చెందిన భూమిని కబ్జాదారులు అడ్డుకుని మళ్లీ ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆమె కుమార్తె లలిత వాపోయారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆమె మీడియా ద్వారా వేడుకున్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ చెవుడుతో బాధపడుతున్న తన తల్లికి సంబంధించిన భూమికి నకిలీ పత్రాలతో కొందరు కబ్జా చేశారని ఆరోపించారు. దీనిపై ఏపీ సీఎం నారాచంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, జిల్లా కలెక్టర్, మదనపల్లె సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మండల తహసీల్దార్, సీఐ, ఎస్ఐల దృష్టికి సమస్యను తీసుపోయామని తెలిపారు. తమ విజ్ఞప్తిపై స్పందించిన సీఎం కార్యాలయం విచారణ జరిపించి అన్ని సక్రమంగా ఉన్నాయని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సిఫార్సు చేయగా కలెక్టర్ స్పందించి తన తల్లి లక్ష్మమ్మకు చెందిన భూమి రికార్డులు పరిశీలించి గత ఏడాది నవంబరు 20న క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి భూమి స్వాధీనం చేశారని తెలిపారు. అయితే కబ్జాదారులు యథావిధిగా తిరిగి భూమి స్వాధీనం చేసుకుని వృద్ధురాలైన తన తల్లిని ఇబ్బందులు పెడుతున్నారని భద్రత కల్పించి కబ్జాదారులు ఆగడాలను అరికట్టి న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.

సమస్యలపై నేడు కలికిరిలో విద్యుత్ అదాలత్

కలికిరి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యల తక్షణ పరిష్కారం కోసం బుధవారం కలికిరిలో విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్పీడీసీఎల్ పీలేరు ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, కలికిరి డీఈఈ శివయ్య, ఏఈఈ ముజిబుర్ రహ్మాన్ తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ మదనపల్లె రోడ్డులోని ఏడీఈ కార్యాలయం ఆవరణలో విద్యుత్ అదాలత్ నిర్వహిస్తామని చెప్పారు. అదాలత్ చైర్మన్ వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి (రిటైర్డు జడ్జి), ఆర్థిక సభ్యులు కె.రామమోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్.అంజినీకుమార్‌లు ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించనున్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన రైతులు, వినియోగదారులు వారి సమస్యలను రాతపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కేబుల్ వైర్ల వరుస చోరీలతో రైతుల బెంబేలు



కేబుల్ వైరు చోరీకి గురైన బోరు

నిమ్మనపల్లి ఫిబ్రవరి11(ఆంధ్రజ్యోతి):: మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ బోర్ల వద్ద ఏర్పాటు చేసిన కేబుల్ వైర్ల వరుస చోరీల తో రైతన్నలు బెంబేలెత్తుతున్నారు. దాదాపు 15రోజులుగా నిత్యం రాత్రి వేళల్లో వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్ వైర్లును దొంగలు కట్‌చేసి ఎత్తుకెళ్లుతున్నారు. దీంతో చేసేదేమిలేక వేసిన పంటలను కాపాడు కోసం దుకు మరళా కేబుల్ వైరును కొనుగోలు చేస్తున్నారు. కాగా దొంగలు వైర్లు కట్ చేసే సమయంలో బోరు మొదటి వరకు కోయడంతో వైరు కాస్త బోరు బావిలో పడిపోతుంది. దీని కారణంగా బోరు మరళా విప్పి బిగించడం రైతుకు అధిక భారంగా మారింది. కేబుల్ వైర్ల చోరీతో వరి, టమోటాతో పాటు ఇతర పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. 15రోజుల కాల వ్యవధిలో దాదాపు 60 వ్యవసాయ బోర్ల వద్ద 1500 మీటర్లు కేబుల్ వైర్లు చోరీ అయినట్లు తెలుస్తోంది. చోరీకి గురైన కేబుల్ వైరు ప్రస్తుతం రూ.8లక్షల వరకు ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటి కైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్‌వైర్లు చోరీకి గురికాకుండా దొంగలను పట్టుకొని రైతులకు న్యాయం చేయాలని రైతులు వేణుగోపాల్‌రెడి, అమలమ్మ, రాఘవరెడ్డి, రాజారెడ్డి, గిరి, మోహన్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి మదనమోహన్‌రెడ్డి బాస్కర్‌రెడ్డి, రామారావు, తులసి, భాస్కర్‌లు కోరుతున్నారు.

కేబుల్ వైర్ల చోరీలపై ప్రత్యేక నిఘా..

మండలంలో జరుగుతున్న కేబుల్ వైర్ల చోరీలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు రూరల్ సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేబుల్ వైర్లు చోరీ చేసే దొంగతనాలపై పాత నేరస్థుల వివరాలు సేకరించి విచారిస్తామని దీని కొరకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయన్నుట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి పోలీసులు పాల్గొన్నారు.

చట్టాలపట్ల అవగాహన కలిగిఉండాలి

కలకడ, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి):ప్రశాంతమైన రేపటి కోసం ప్రతి బాలిక చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంత సూచించారు. మంగళవారం ఆదర్శ పాఠశాల, ఉర్దూ హైస్కూల్‌లో బాలికల సాధికారత అంశంపై విద్యార్థినులతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిర్మూలన, చట్టపరమైన హక్కులు, నిర్బంధ విద్య, పోక్సో చట్టం, హెల్ప్‌లైన్ నెంబర్లు 1098, 112, 181ల గురించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం కిరణ్మయి, నందినీ, లావణ్య, సురేష్‌లు పాల్గొన్నారు.